



ఆగష్టు
22—7—67
వెల 35 పైసలు



టి. కె. రంగాచారి: గాత్రం
(మద్రాస్, ఆగస్టు 4)




ఎమ్. ఎస్. పద్మ: అచ్యుతదాసర్ కృతులు
(మద్రాస్, ఆగస్టు 9)




నాగర్‌కోయిల్ ఎస్. హరిహర అయ్యర్, గాత్రం
(మద్రాస్, ఆగస్టు 13)



చెఱుకుమిల్లి భాస్కరరావు: రచన: అనగనగా ఒకరాజు (కథానిక)
(హైదరాబాద్, ఆగస్టు 7)



అలీ అక్బర్‌ఖాన్: సరోద్ (హైదరాబాద్, ఆగస్టు 13)




వి. ఎస్. అనంతరావు: వీణ (హైదరాబాద్, ఆగస్టు 3)



వింజమూరి శివరామారావు: రచన-సౌరభ సందేశం
(సంగీతరూపకం- విజయవాడ, ఆగస్టు 15)

వాణి
ప్రతినెలా 7, 22 తేదీలలో వెలువడును,
విడి ప్రతి వెల 35 నయాపైసలు.
సం॥ చందా రూ. 8.40 పై, (పోస్టేజి సహా)
సంవత్సరమునకు తక్కువ చందా
అంగీకరింపబడదు
ఇతర వివరములకు:
ఎడిటర్: "వాణి"
ఆల్ ఇండియా రేడియో మద్రాస్ 4.
ఫోన్ నెం. 71041 ఎక్స్టెన్షన్స్ 243 & 245



ALL INDIA RADIO

తెలుగు గీతాంజలి

ఆచంట జానకిరామ్

66


ఏనాటినుంచో నా అంతరంగమున సుస్థిర నివాస మేర్పరుచుకున్నది ఆమె- ఒక్కక్షణమైనా నన్ను విడువకుండా. వేకువ వెలుగులలో సంధ్యవెలుగులలో నాలో ఆమె సన్నసన్నగా మెదులుతూన్నట్లని పిస్తుంది; ఆమె-కాని ఎంత తపనపడినా కంటికిమాత్రము కనుపింపదు ఆమె స్వరూపము. ఆమెను నీకు నా తుది కానుకగా అర్పిస్తాను, ప్రభూ!-నా చరమ గీతికతో పదిలపరచి.

ఆమె దర్శనార్థము ఎన్నెన్ని గీతికలను ఆలాపింపలేదు, నేను. నా కళ్లను ఒక్కసారి పావనము చేయమని ఎంతగా ప్రాధేయపడలేదు, నేను.

ఆమెను నా లోలోపలి లోతులలో దాచుకుని ఎన్నెన్నో దేశదేశాలు తిరిగాను నేను. ఈ నా జీవితములో నా అంతస్థు పెరిగినా విరిగినా అన్నిటికీ మూలకారణము ఆమెను అనుసరించినదే నా ప్రతి ఆలోచనలోను ప్రతి చేష్టలోనూ ప్రతి స్వప్నంలోనూ ప్రతి జాగృతిలోనూ సర్వత్రా నన్నావహించినది ఆమె; కాని ప్రతి నిమిషమూ నాకు దూరదూరంగానే నేను అందుకోలేని అంతస్థులోనే ఉంటూ వచ్చింది ఆమె.

నా కుటీర ముఖద్వారమువద్ద నిలచి ఎందరెందరో ఆమెను గురించి కీర్తిస్తూ ఆమె దర్శనార్థము కనులప్పగించి పడిగాపులై పడిఉండి, పడిఉండి చివరకు నిస్పృహతో బరువెక్కిన హృదయాలతో నిష్క్రమిస్తారు-ఆమె కనుపించదు కాబట్టి.

ఆమెను, ముఖాముఖి, ఒక్కపిట్టయినా చూడలేదు - రెండవకంటికి ఎన్నడూ



కనుపింపదు ఆమె. కృపాసముద్రుడవైన నీవు మాత్రము నీ దివ్యచక్షువులతో నిమిషములో ఆమెను గుర్తిస్తావని నిరీక్షిస్తూ నీకొరకై జపిస్తూ నాలో ఉండిపోయినది. ఆమె-ఎప్పుడూ మీ సమావేశము.

67

అంతులేని ఆకాశమూ నీవే; అన్నిటికంటే చిన్నదైన చిరుపేద పక్షి గూడూ నీవే. కాని, ఆ చిన్ని గూటిలో నీ ప్రభావంవల్ల ఎన్నెన్ని వింత రంగులు మెరుస్తున్నాయి. ఎటువంటి దివ్య స్వరములు వినవస్తున్నాయి. ఎట్టి సువాసనలు వీస్తున్నవి. అన్నిటికీ కారణము ఆ గూటియందు నా ఆత్మను పదిలపరచిన అపారమైన నీ ప్రేమ.

తెల్ల తెలవార్తుండగా ఉషారాణి ఈ వేపే వస్తుంది, ధళధళమెరసే కాంతిపుంజముల కల్హారమాలను తన కుడిచేత ధరించి ఈ వేపే వస్తుంది. భూదేవి కంఠసీమనలంకరించడానికి, ఉషారాణి,

సాయంత్రమయేసరికి కడుపునిండా మేసిన పశుగణములన్నీ ఇళ్ళకు మరలి

ఈ సంచికలో

ముఖచిత్రం: నవభారత నిర్మాతలు
చిత్రకారుడు: మారేమండ శ్రీనివాసరావు
[స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఆగస్టు 15-వ తేదీన ఆకాశవాణి వివిధ కేంద్రాలనుండి ప్రత్యేక కార్యక్రమాలను వినవచ్చును.]

నాళ్, నిర్జనమైన పచ్చికబయళ్ళ పైన, పశ్చిమ సముద్రమునుండి పిల్లవాయువులు వీస్తాయి. ప్రపంచానికి పరమశాంతిని ప్రసాదిస్తూ.

కాని, నా ఆత్మ అంతులేని ఆకాశంలో యధేచ్ఛగా విహరిస్తుంది. దేదీప్యమానమై, స్వచ్ఛమైన ఆ ధవళిమలో రాత్రీ లేదు, పగలూలేదు, వర్ణమూ లేదు- రూపమూలేదు. పలుకూ లేదు-పరిమళమూ లేదు, సర్వమూ నిశ్శబ్దము నిర్గుణమైన ఆ అగాధములో

68

అతిప్రేమవంతమైన నీ అపరంజికిరణజాలము నాపట కుటీరమును పగలంతా నీ ప్రజ్వలిత కృపారసముతో ముంచెత్తి, నా నిట్టూర్పులనూ నా నిరుపేద గీతికలనూ, నా కన్నీటిని నిపు పవమానమైన మేఘమాలికలుగా మార్చి పరమపావనమైన నీ పదపద్మములను జేరుస్తుంది.

ఆ మేఘాంబరమును నీచుట్టూ కప్పుకొని, మిలమిల మెరిసే నక్షత్రాల వెలుగులో నా కన్నీటి ధారలల్లిన శీతాంబరమును క్షణక్షణమూ మారే వింత వింత రంగులతో క్రొత్త క్రొత్త రూపములతో ప్రపంచానికి ప్రదర్శిస్తావు, రసపిపాసివైన నీవు.

నేనర్పింప సాహసించిన అతి పలుచని ఆ కన్నీటి యుత్తరీయము పరమ పావనుడవైన నీకెంత ప్రియమో నాకు తెలుసు. మహామహుండవైన నీకు అంత ప్రియమైనది కాబట్టే కన్నులను మిరుమిట్లు గొలిపే ఆకాశపు ధావళ్యాన్ని సైతము మాటుపరుస్తుంది గీతమాలికగా వెలసిన నా పేద బాష్పపటాంచలము - నా పేద బాష్పపటాంచలము,

69

ఈ నా జీవనాడులలో రాత్రింబవళ్లు నిరంతరాయంగా ప్రవహించే ఆ జీవన స్రవంతియే ప్రపంచమంతా ప్రవహించి అద్భుతమైన లయను పాటిస్తూ తాండవిస్తుంది.

దట్టమైన ఈ లోకపు ధూళిధూసరపు తెరను ఒత్తిగించుకుని లెక్కకు మిక్కుటమైన లేగరికచిగుళ్ళ పచ్చందనములోనూ కోటానుకోట్ల తలిరుటాకుల గలగలలోనూ లక్షలాది నవకుసుమముల దివ్యపరిమళములలోనూ ప్రత్యక్షమయ్యేది ఆ చైతన్యమే జనన మరణమనే ఆటుపోటులతో ఊయలలూగే మహాసముద్ర తరంగములను కదలించేది ఆ చైతన్యమే

చైతన్యమయమైన ఈ జీవితపు ప్రభావమువల్ల ఎంతగా చలిస్తుంది, నాలోని ప్రతి అణువూ ఎంతగా గర్విస్తాను నేను యుగయుగాలుగా వస్తున్న ఇంతటి గొప్పప్రభావము ఈ నిమిషము నా రక్తనాళములను ఉద్వేగపరుస్తున్నదని—ఎంతగా గర్విస్తాను నేను.

70

లోకమంతా ప్రతిధ్వనించే ఈ తాండవ నృత్యములో పాల్గొనాలని నీకు లేనేలేదా? అంతులేని ఈ మహానందపు సుడిగుండములో అమాంతముగా ఐక్యమైపోవాలని లేనేలేదా నీకు?

(తరువాయి 47-వ పేజీలో)

“ఉగ్రగామి సన్నిగ్రహముగ ఆకాశ కక్ష్యల చిక్కుకొని పరిభ్రమించువాడు” మానవుడు. అతి సాహసికుడు ఆకాశంలో మహావేగంతో దూసుకొనిపోగల యంత్రాలూ మృగాలకంటె త్వరగా నేలపై పరుగెత్తగల యంత్రాలూ నీటి జలంతో ఈదగల యంత్రాలూ నిర్మించి పక్షిమృగ జలచరాలను మానవుడు ధిక్కరిస్తున్నాడు. అయితే అట్టి యంత్రనిర్మాణానికి ఎంతో పరిశీలనా, పరిశ్రమా అవసరమైనాయి. ప్రకృతి రహస్యాల నన్వేషించి ప్రకృతి ధర్మాలను క్రోడీకరించి, ప్రకృతి నియమాలను నిర్వచించి తదుపరి వాటి నుండి వినియుక్త విజ్ఞానశాఖను సాంకేతికంగా పెంపొందింపగలిగినప్పుడే యంత్రనిర్మాణం సాధ్యమయింది. భూతలవాయు చరాలను అనుగమించడానికి చేసిన కృషికంటె గ్రహాలను అనుగమించి అంతరిక్షంలో చరించడానికై బహుముఖ ప్రజ్ఞ ప్రవర్తించవలసి వచ్చింది. అంతరిక్షయానంలో ఉత్పన్నమయే సమస్యలు బహుళమైనవీ సంకులమైనవీ కావడమే దానికి కారణం. వాటి పరిమాణాలనూ వైవిధ్యాన్నీ గ్రహించాలంటే భూలోకంలో మానవజీవితం ఏవిధంగా సాగుతూందో తెలిసికొని ఆ జ్ఞానంతో అంతరిక్షయాన సమస్యల స్వభావాన్ని ఆకళించుకోవాలి.

వాతావరణ వ్యత్యాసం

నేటికి మానవుడు అత్యంతము సున్నితమైన జీవి. వాతావరణ విపర్యయాలు లేనట్టి ప్రదేశంలో నున్న క్రోటన్ మొక్కవలె భూతలంపై గారాబంగా పెరుగుతున్నాడు. వాతావరణంలో ఏ పెద్ద మార్పు వచ్చినప్పటికీ తట్టుకోలేడు. కొన్ని పరిమిత అవస్థలకు లోబడి మానవజీవితం సాగుతుంది. భూమి నావరించిన గాలిలో జీవాధారమైన ప్రాణవాయువు, ఆక్సిజన్, ఉంది. శ్వాసోచ్ఛ్వాసలలో ప్రాణవాయువుని లోనికి పీల్చుకొని బొగ్గుపులుసు వాయువుని పైకి విడిచిపెట్టుతాడు. భూతలాన్నిదాటి ఆకాశంలో పైకిపోయిన కొద్దీ ఆక్సిజన్ పరిమాణం తగ్గుతుంది. అంత పైఎత్తుకి పైకిపోయిన పక్షంలో ఆక్సిజన్ని తనతో తీసుకొని వెళ్ళకపోతే ప్రాణాపాయానికి లోనౌతాడు. ఎవరెస్టు పర్వత శిఖరారోహకులు వాడుకగా ఆక్సిజన్ సిలిండర్లు ప్రధానమైనవి కాగా అంతరిక్షంలో గాలి ఏమాత్రము ఉండదు కదా. మానవుడు నేరుగా అంతరిక్షంలోనికి పోవడానికి తనకవసరమైన వాతావరణాన్ని కల్పించుకొని వాహనంలో సహా పైకిపోవాలి.

వేడికానీ, చలిగానీ, ఎక్కువైనప్పుడు మానవునికి బాధకలుగుతుంది. వేసవిలో తాపక్రమం నూటపదికి పైౖ రెండు డిగ్రీలు ఫారన్‌హైట్, లేక ఏభై డిగ్రీలు సెంటిగ్రేడ్ చేరుకొనేసరికి వడగాడ్పులకు జననష్టం కలుగుతుంది. అదేవిధంగా శీతాకాలంలో తాపక్రమం నీరు గడ్డకట్టు ముప్పైరెండు డిగ్రీల ఫారన్‌హైట్ లేక సున్న డిగ్రీల సెంటిగ్రేడ్ చేరుకోగానే చలిబారి కొందరు మరణిస్తున్నారు. అయితే అంతకంటె తక్కువ తాపక్రమం గల ధ్రువప్రాంతాలలో ఎస్కిమోలవంటివారు సుఖజీవనం చేయకపోలేదు. అయినప్పటికీ సామాన్యంగా సున్న నుండి ఏభై డిగ్రీల సెంటిగ్రేడ్ తాపక్రమ వ్యత్యాసంలో మాత్రమే మానవుడు జీవించగలడు. అంతకంటె ఎక్కువ వ్యత్యాసం కలిగినప్పుడు సుఖజీవనానికి అంతరాయం కలిగి ప్రాణాపాయం వాటిల్లవచ్చును. అందుచేత సమశీతోష్ణమండలాన్ని తన చుట్టూ కల్పించుకొనవలసిన అవసరం మానవునికి ఎంతైనా ఉంది. అంతరిక్షయానంలో ఇది ముఖ్యపాత్రవహిస్తుంది.

గురుత్వాకర్షణ

మానవుడు గురుత్వాకర్షణ క్షేత్రంలో జీవిస్తున్నాడు. భూమియొక్క గురుత్వాకర్షణ బలం మానవుని పట్టి భూతలానికి బంధిస్తుంది. ఎంతపైకెగిరినప్పటికీ తిరిగి భూతలాన్ని చేరుకోక తప్పదు. ఆ ఆకర్షణ బలం మూలంగానే బరువు అను భావం మనకు కలుగుతుంది. అనవలంబిత వస్తువు వేగాధిక్యంతో క్రిందపడుతుంది. స్వేచ్ఛగా పడుతూన్నవస్తువు యొక్క వేగం సెకండుకి ముప్పైరెండు అడుగుల చొప్పున ప్రతిసెకండు పెరుగుతూనే వుంటుంది. అందుచేతనే సమతలంలో దూరంగా గెంతినట్లు పైకి గెంతడం కష్టం. క్రీడోత్సవాలలో ప్రసిద్ధకళాకారులు 26 అడుగులవరకు లాంగ్ జంప్ చేయగలరుగాని ఏడుంబావు అడుగులకు మించి హైజంప్ చేయలేరు. హైజంప్ రికార్డుని అంత స్వల్పసంఖ్యకు పరిమితం చేస్తూన్నది గురుత్వాకర్షణ బలమే.

భారరహిత స్థితి

అయితే అంతరిక్షంలో భూమి చుట్టూ గ్రహంవలె మానవుడు సంచరిస్తూన్నప్పుడు బరువు అను భావమే కలుగదు. అదొక విచిత్రమైన స్థితి. దానిని భారరహిత స్థితి—అంటారు. ఆస్థితి భూలోకంలో మనకి సామాన్యంగా అనుభవానికి రాదు. కాని జాగ్రత్తగా గమనించిన పక్షంలో దాని స్వభావాన్ని తెలిసికొనగలం. బస్సులో ప్రయాణం చేస్తూన్నప్పుడు ఏటవాలుగా నున్న రోడ్డుపై త్వరగాపోతూ గతుకులో పడి ఒకప్పుడు గెంతవచ్చును. అట్టి సమయంలో గుండె జారినట్లు అనిపిస్తుంది. ఆ క్షణకాలంలో అనవలంబిత వస్తువువలె స్వేచ్ఛగా క్రిందకు జారినట్లు భావించవచ్చును. ఆ స్వల్పకాలంలో భారరహిత స్థితిలో మంటాము. అట్టి అనుభవ సమయంలో శరీరం కంపించి రోమాంచితమవుతుంది. ఆ అనుభవం వర్ణనాతీతం. అదొక ప్రాణాపాయ సమయంవలె భయాన్వితమై పీడిస్తుంది. క్షణమాత్ర భారరాహిత్యాన్నే భరించలేని మానవుడు అంతరిక్షయాత్రలో ఆస్థితిని తట్టుకొనగల తరిఫీదు పొందాలి.



“భారతమాతకు జోహార్లు”

చిత్రకారులు: మారేమండ శ్రీనివాసరావు

కృత్రిమ ఉపగ్రహంలో భూమి చుట్టూ తిరుగుచున్నప్పుడు అందున్న రోదసి యాత్రికుడు రెండు విభిన్న సమాన బలాలకు గురియౌతాడు. భూ గురుత్వాకర్షణబలం వానిని భూకేంద్రం వైపు లాగుతుంది. భ్రమణంవల్ల జనించిన కేంద్రోత్సారకబలం ఆ యాత్రికుని కేంద్రంనుండి దూరంగా లాగుతుంది. అంటే ఒకే సరళరేఖలో ఇరువైపులా లాగుతూన్న బలాలకు లోనబడి ఉంటాడు. కేంద్రావసారకబలం రాకెట్టుయొక్క వేగంపై ఆధారపడి ఉంటుంది. సెకండుకి ఐదు మైళ్ళ వేగంతో భూమిచుట్టూ తిరుగు రాకెట్టుపై ప్రవర్తించు కేంద్రావసారక బలం భూ గురుత్వాకర్షణ బలానికి సమానమౌతుంది. అందుచేత అట్టి రాకెట్టులోవున్న యాత్రికుడు సమానమైన రెండు విరుద్ధబలాలకు లోనై ఏ బలంచేత ప్రచోదించబడని స్థితిలో నుంటాడు. వానిపై గురుత్వాకర్షణ బలం నిరుపయోగమౌతుంది. అంటే ఆ యాత్రికుడు—భారరహిత స్థితిలో నుంటాడు. వాని శరీరపు బరువే వానికి తెలియదు.

అయనావరణం

భూతలాన్ని దాటి పైకి పోయిన కొద్దీ పరిసరాలు ఏ విధంగా మారుతాయో గమనించడం మంచిది. ఐదు మైళ్ళ ఎత్తున గాలి బాగా విరళమౌతుంది. మరొక మూడు మైళ్ళు పైకి పోతే మేఘమండలాన్ని అతిక్రమిస్తారు. వర్షం పడడానికి జరిగే నాటకాన్ని యీ ఎనిమిది మైళ్ళలోనే ప్రకృతి అద్భుతంగా ఆడుతుంది. అపైనున్నది అయనావరణం. అందులో గల పరమాణువులూ, అణువులూ విద్యుదావేశాన్ని కలిగి వుంటాయి. భూతలానికి దాదాపు 30 మైళ్ళ ఎత్తున ఓజోన్ పొర ఒకటుంది. సూర్యుని నుండి వచ్చు అతి నీలలోహిత కిరణాలను ఓజోన్ హరించి వాటి దుష్ఫలితాలనుండి జీవాన్ని కాపాడుతుంది. దానిపైనున్న అయనావరణం విద్యుదావేశపూరిత కణాలమయం, అదొక అనంతవిద్యుత్కణ సాగరం.

ఆకాశం శూన్యమంటారు కాని, అంతరిక్షంలోనూ గ్రహాంతరాళంలోనూగల అత్యల్ప వాయువుల భూర్యరశ్మి తాకిడికి అయనులై సంక్షోభ మొందుతూంటాయి. సూర్యగోళం నుండి మహావేగంతో వెలువడు వివిధ కిరణాలూ అంతరిక్షంలో వ్యాపించి అయనుల సముద్రంలో కల్లోలం కలిగిస్తాయి. సూర్యునిలో ఉత్పన్న మౌతూన్న సౌరజ్వాలలు శక్తినీ ద్రవ్యాన్నీ ధగధగలు చిమ్ముతాయి. విద్యుదావేశంగల కణాలు దాదాపు కాంతి వేగంతో ప్రయాణం చేస్తాయి. భూగోళాన్ని సమీపిస్తూండగా భూమి నావరించిన అయస్కాంత క్షేత్ర ప్రభావానికి లోనై కొన్ని నియమిత మార్గాల ననుగమిస్తాయి. వాటి గమనం విచిత్రంగా నుంటుంది.

వికిరణ మండలాలు

సూర్యగోళంలో సౌరజ్వాలలు జనించినప్పుడు చాచిన నాలికలవలె బలరేఖలతో కూడిన అయస్కాంత క్షేత్రం రోదసిలో కోట్లకొలది మైళ్ళు వ్యాపించవచ్చును. అయస్కాంత రేఖలు సీసా ఆకారంలో సాగుతాయి. సూర్యునినుండి బహిర్గమించిన విద్యుదావేశ కణాలు అ సీసాలో బంధింపబడతాయి. అయస్కాంత రేఖల చుట్టూ సర్పిలమార్గంలో కణాలు తిరుగుతుంటాయి. సూర్యునికి ప్రదక్షిణాలు చేస్తూన్న భూమి ఆ అయస్కాంతపు సీసాలో ప్రవేశించినప్పుడు భూమి వహించిన కొన్ని వికిరణ మండలాలు రేడియేషన్ బెల్ట్స్ ఏర్పడతాయి వాన్‌ఆలన్ మండలాలను కొన్ని ఉపగ్రహాలు గుర్తించాయి. భూమధ్యరేఖవద్ద కొన్నివేల మైళ్ళవరకు వ్యాపించియున్న యీ వికిరణ మండలాలు ప్రమాదకరమైనవని నిర్ణయించారు. ధ్రువాలవద్ద వాటి వ్యాప్తి అంతగా లేదు. ఆ కారణంచేత భూమిని విడిచి రోదసిలో ప్రవేశించడానికి ధ్రువప్రాంతాలనుండి పైకి పోవడం క్షేమకరమని తేలింది

ఉల్కలు

శక్తి కిరణాలూ కణాలూ కాక ద్రవ్యశకలాలు రోదసిలో యధేచ్ఛగా సంచరిస్తూ భూమియొక్క గురుత్వాకర్షణ క్షేత్రంలో జొరబడినప్పుడు భూముఖంగా లాగబడతాయి. మన అదృష్టవశాత్తూ భూమి నావరించియున్న వాతావరణ వాయువులు వాటిని చాలవరకు భస్మంచేస్తాయి. అవే ఉల్కలు వాయువులతో రాపిడికి మండిపోయినప్పుడు కాంతిరేఖగా ఆకాశంలో దీపిస్తుంది, వాటిని రాలుడు నక్షత్రాలు అంటారు. అట్టి ఉల్కలు ప్రతిదినం కొన్ని లక్షలు వాతావరణంలో జొరబడతాయని అంచనా. అయితే వాతావరణం వాటిని నాశనంచేసి జీవానికి ఆపద కలుగకుండా రక్షిస్తూంది. అట్టి వాతావరణాన్ని దాటి అంతరాళంలో ప్రవేశించినప్పుడు ఉల్కాపాతానికి గురియై రోదసీ యాత్రికుడెట్టి ప్రమాదానికి లోనౌతాడో చెప్పలేము.

రోదసీ కవచం

భూలోకవాసియగు మానవుడు ఎట్టి ప్రత్యేక పరిస్థితులలో జీవిస్తున్నాడో గ్రహించినప్పుడు, ఆ మానవుడు అంతరాళంలో చరించినప్పుడు ఎట్టి సమస్యలు ఉత్పన్న మౌతాయో ఊహించటానికి అవకాశ ముంటుంది. మానవ జీవనానికి ముఖ్యమైనది వాతావరణం. అందులో అవసరమైనంత ప్రాణవాయువూ, తేమగా నీటి ఆవిరీ, తగుమాత్రం బొగ్గుపులుసు వాయువూ ఉండాలి. వాతావరణం కలిగించే ఒత్తిడికి అలవాటు పడ్డ మానవుడు అట్టి ఒత్తిడి లేకపోయినా జీవించలేడు. అందుచేత కృత్రిమ వాతావరణ పూరితమైన రోదసీ కవచం....ప్రధానమైన పరికరం. దానిని ధరించి భూ వ్యోమాకాశంలో నిరపాయంగా ప్రయాణంచేసిన రోదసీ యాత్రికులున్నారు. భూమిచుట్టూ దాదాపు పద్దెనిమిదివేల మైళ్ళతో పరిభ్రమిస్తూండిన కృత్రిమ ఉపగ్రహం నుండి పైకివచ్చి ఆకాశయానంచేసి తిరిగి ఉపగ్రహంలోనికి పోయి, రోదసీ కవచంయొక్క సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా ఋజువుచేసేరు కొందరు, రోదసీ యాత్రికులు.

రెండవ సమస్య భారరహిత స్థితి, పరిశోధనాగారాలలో అట్టి పరిస్థితి కల్పించి దానికి మానవుని గురిచేసి కేవలం అభ్యాసంవల్ల మనోధైర్యం వల్ల దానిని ఎదుర్కొనేటట్లు శిక్షణ నిచ్చి తరిఫీదు చేస్తున్నారు. రోదసి యాత్ర మొదటి మెట్టులో యాత్రికుని భారం పదిరెట్లవరకూ పెరుగుతుంది. భారం పెరిగినప్పుడు కూడా శరీరం ఆకాంతికి లోనౌతుంది. ఇంతవరకు భారరాహిత్యాన్ని కాని ఉష్ణాధిక్యాన్నికాని ఎదుర్కొనడానికి భవిష్యత్ యాత్రికులకు తగిన శిక్షణ ఇవ్వడమే ప్రధాన సాధనంగా ఉంది. భారరహితస్థితిలో భోజనం చేయడం కష్టమౌతుంది. అందుచేత తినుబడి పదార్థాలు ద్రవ్యరూపంలో సరఫరా చేయవలసి ఉంటుంది.

ఉల్కాపాతం

మూడవది వికిరణమండలాల ప్రభావం: రోదసిలో ఎట్టి బలవత్తరమైన శక్తులూ కణాలూ ఉన్నాయో ప్రయోగ పూర్వకంగా తెలిసికొనడానికి అవిచ్ఛిన్నంగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా సౌరజ్వాలలనుండి బహిర్గమించు కణాలూ కాస్మిక్ కిరణ సంబంధమైన కణాలూ ఏ విధంగా మానవుని బాధిస్తాయో ప్రామాణికంగా నిర్ణయించడానికై రకరకాల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. వికిరణ మండలాల విషయం ఎంత సమగ్రంగా తెలిసికొన కలిగితే అంత నిరపాయంగా అంతరిక్షయానం చేయవచ్చును, ఆ విషయ ప్రాధాన్యాన్ని గుర్తించి, రోదసీ లక్షణాలను అనేక విధాల అన్వేషిస్తున్నారు. అదృశ్యమైన వికిరణ మండలాలు జీవానికి కలిగించగల ప్రమాదాలను తెలిసికొనడానికై చేస్తూన్న ప్రయోగాలు ఫలించినప్పుడు రోదసీ యాత్రకు అనుకూలమైన సమయాలను నిర్ణయించగల సామర్థ్యం విజ్ఞానులకు అలవడుతుంది. భూలోకంలో తుఫానుల దాడినుండి రక్షించుకొంటూన్నట్లే రోదసీ యాత్రికుని వికిరణ మండలాలనుండి రక్షించే ఏర్పాట్లు చేసుకోగలము.

ఉల్కాపాతంనుండి రక్షణ కల్పించుకొనడం కూడా ప్రధానమైనదే, ఏమంటే వాతావరణంలేని చంద్ర గోళాన్ని ఇప్పటికీ ఉల్కలు మర్దించుచుండడం గమనింపవలసిన విషయం. పరిమాణంలో చాల చిన్నవైనప్పటికీ అవి గమించే అత్యధిక వేగాలచేత రోదసీ యాత్రికుని నేరుగా ఢీకొన్న ఉల్క ఎట్టి ప్రమాదానైనా వానికి కలిగించవచ్చును. కాగా ఉల్కాపాతం పరిశీలన అగ్రస్థానం వహిస్తుంది.

(సశేషం)

కాళిదాసు ఉపమ

తిరుమల రామచంద్ర

వ్యక్తవ్యాల విషయాన్ని సంబోధం చేయడం, వక్తవ్యంలో మరింత చమత్కారం కలిగించి సహృదయులను ఆనందింపజేయడం ఉపమ ఉద్దేశం.

మేడిపండు చూడ మేలిమై ఉండును
పొట్టవిచ్చి చూడ పురుగులుండు
బెరకువాని మదిని బింకమీలాగురా

బెరకువాని బింకాన్ని మేడిపండుగా అన్నా మేలిమిగా చూపడం ఉపమ మరొకటి ఉండదు. ఉపమను సామ్యాన్ని చెప్పడం సులభమేమి కాదు. సామ్యం మనసుకు హత్తేట్టు చెప్పగాలేదు. చక్కగా ఆలోచించి సుమా అని అనిపించేట్టు చెప్పడం అనుభవం పండి, విజ్ఞానం నిండిన వారికిగాని సాధ్యంకాదు. ఈ అనుభవ జ్ఞానాలు లోకవృత్త పరిశీలను వ్యుత్పత్తి, ప్రతిభలవల్ల ఉదయిస్తాయి అంటే, ఎంతో చదువు ఎంతో ఆలోచన యీ రెండిటిని వినియోగించుకోగల విద్యస్ఫూర్తి ఉన్నకవే ఉపమలతో తన ప్రకృతార్థాన్ని పోషిస్తాడు



ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి, వయొలిన్ (హైదరాబాద్, జూలై 31)

ఉపమలను ప్రతి కవీ చెప్పినవాడేకాని కాళిదాసు రచనలలో ఉపమలు ఎక్కువ. అతని చిత్తవృత్తి సుందరం, ఆలోచన సుందరం, రచన సుందరం. కనుక అతడు ఎప్పుడూ ఉజ్జ్వలమైన ఉపమలను ఉదాత్తమైన భావాలను పోషించడానికి ఉన్నతశైలిలో చెబుతాడు. అవి ఉపమేయాల ఉన్నతిని అందాన్ని గొప్పదనాన్ని గాంభీర్యాన్ని ఇనుమడింపజేస్తాయి. అతనికి ఉపమ చెప్పంది తృప్తిలేదేమోననిపిస్తుంది. అతని ఉపమలు తీర్చిదిద్దినట్టు, ముత్తెపుచిప్పలోని ముత్యాలలా చతురస్రంగా సహజంగా, సముచితంగా, అనాయాసాగతంగా ఉంటాయి. అందువల్లనే ఉపమా కాళిదాసస్య అన్న సహృదయోక్తి సంజనితమైంది.

ప్రాచీన సంస్కృతి

స్పష్టత, చమత్కారం వీటితోపాటు భారతీయ సంస్కృతి సంస్కరణ కాళిదాసు విగూఢ లక్ష్యం గనుక అతని ఉపమలలో ప్రాచీన సంస్కృతి విశ్వాస సౌరభాలు గుబాళిస్తుంటాయి. సహృదయులు ఆ సంస్కార రహస్యం గ్రహించినప్పుడే ఉపమల సుషమను ఆస్వాదించగలుగుతారు

కాళిదాసుని ఉపమలను వివరణాత్మకాలు చమత్కార చతురాలు. ప్రాచీన సంస్కృతి గర్భితాలు శాస్త్రజ్ఞానదాయకాలు. ప్రకృతి రమణీయతా విలసితాలు. లోకవృత్తి సంవాదయుతాలు అని యింకా ఎన్నో విధాలుగాను వింగడించవచ్చు. వీనికి ఉదాహరణలు కోకొల్లలు ఉటంకించనూవచ్చు: కాని, స్థాలీపులాక న్యాయంగా కొన్నిటినే నివేదిస్తాను.

వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే
జగతఃపితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ.

అని అతడు రఘువంశ కావ్యాదిలో మంగళాచరణం చేస్తాడు. పార్వతీ పరమేశ్వరులు వాక్, పదార్థాలవలె విడదీయరాని జంట మాటను విడిచి అర్థం, అర్థాన్ని విడిచి మాట వుండదు. కమలం అనగానే ఎన్నో రేకులున్న అందమైన పూవు మనస్సుకు వెంటనే తడుతుంది. వీటిని విడదీయగలమా? అలాగే పార్వతీ పరమేశ్వరులు జగత్కారణమైన విడదీయరాని జంట.

రఘువంశం మహోన్నతం, మహావిస్తృతం. దాన్ని వర్ణించి కవి [illegible] తాను ఎంతో [illegible]న్నాడు. ఎంత మందమతిని? నగుబాట్లపాలవుతానేమో. పొడగర్లు అందుకోగల అందని మామిడి పండ్లకు అందుకోవాలని పొట్టిచేతులు చాచే ఖిదం నవ్వరూ! అంటాడు రఘువంశం అవతారికలో.

మందః కవియశః ప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతాం
ప్రాంశులభ్యే ఫలే లోభాత్ ఉద్బాహురివ వామనః.

దిలీప మహారాజు బాల సముద్రుడు. చేసిన పనిబట్టిగాని ప్రయత్నాలు కనుగొనడానికి వీలులేదు. ఆ ప్రయత్నాలు ఎలాంటివి? పూర్వజన్మ సంస్కారాలవంటివి.

తస్యసంవృతమంత్రస్య గూఢాకారేంగితస్య స
ఫలానుమేయాః ప్రారంభాః సంస్కారాః ప్రాక్తనా ఇవ.

పూర్వజన్మ సంస్కారం కంటికి కనిపించేదికాదు కలిగే ఫలాన్ని బట్టి ఊహించదగినదే. ఎంతటి ఉచితమైన ఉపమ.

దిలీపుని భార్య సుదక్షిణాదేవి గర్భం ధరించింది. నగలు నాణేలు ధరించే ఓపిక లేనందున ఒకటీ అరా నగమాత్రమే ఒంటిమీద ఉన్నాయి. ముఖం లొద్దుగ పూవులాగ పాలిపోయింది ఆమె ఎల్లా వుంది? అక్కడక్కడ నక్షత్రాలు కనిపిస్తూ, వెలవెల పోయిన చందమామతో తెల్లవార పోతున్న రాత్రిలాగ వుంది.

శరీర సాదా దసమగ్ర భూషణా ముఖేన సాలక్ష్యత లోధ్రపాండునా
తను ప్రకాశేన విధేయతారకా ప్రభాత కల్పా శశినేవ శర్వరీ.

దిలీపుని నుంచి రఘువు రాజ్యం స్వీకరించాడు—సాయంకాలం సూర్యునినుండి అగ్నిదేవుడు తేజస్సును తీసుకున్నట్లు.

సరాజ్యం గురుణాదత్తం ప్రతిపద్యాధికం బభౌ
దినాంతే నిహితం తేజః సవిత్రేవ హుతాశనః.

సూర్యుడు సాయంకాలం తన తేజస్సును అగ్నికి అప్పగించిపోతాడని మన పూర్వుల విశ్వాసం. వేదంలోను, సౌరం తేజః సాయమగ్నిం సంక్రమతే. ఆదిత్యోవా అస్తంయాన్ అగ్నిమనుప్రవిశతి అని ఉంది యీ ప్రాచీన సంస్కృతిని గ్రహిస్తేనేగాని యీ ఉపమను ఆస్వాదించలేము

ఇలాటిదే జీవాత్మ పరమాత్మల అభిన్నత్వం వ్యక్తం చేసే మరొక ఉపమ. రఘువుకు అజుడు పుట్టాడు. అచ్చా తండ్రి పోలికే ఒక్క విషయం లోను కుమారునికి ప్రత్యేకతలేదు. పెద్ద దీపంనుంచి చిన్న దీపాన్ని ముట్టించినట్లు ఉన్నాడట.

రూపం తదోజస్వి తదేవ వీర్యం తదేవ నైసర్గిక మున్నతత్వం
నకారణాత్ స్వాద్బిభిదే కుమారః ప్రవర్తితో దీప ఇవ ప్రదీపాత్.

ఎంత అందమైన పోలిక. ప్రత్యగాత్మ—జీవాత్మ పరమాత్మకన్నా ఏ విషయంలోను భిన్నంకాదు, అన్న సిద్ధాంతం ఇతర నిరపేక్షంగా చెప్పాడు కవి.

ప్రకృతిలోని రామణీయకాన్ని పోలికలోకి తేవడంలో కాళిదాసును మించినవాడుంటాడా? అజమహారాజు నిద్రిస్తున్నాడు. తెల్లవారింది. వంది మాగధులు మేల్కొల్పులు పాడుతున్నారు.

ఓ రాజా, చెట్ల చిగురుటాకులపై ముత్యాలవంటి మంచుబిందువులు పడ్డాయి వాటిని చూడగా నీ పెదవులపై దంతకాంతులతో గుప్తించి విస్తరించిన విలాస మందహాస మనిపిస్తున్నది.

తామ్రోదరేషు పతితం తరుపల్లవేషు
నిర్ధౌతహార గుళికావిశదంహిమాంభః
ఆభాతిలబ్ధపరభాగతయాధరోష్ఠే
లీలాస్మితం సదశనార్చిరివత్వదీయం.

పార్వతీదేవి మందహాసవర్ణనలోను కవి యీ కమనీయోపమనే చెప్పాడు ప్రకారాంతరంగా.

పుష్పం ప్రవాళోపహితం యదిస్యాత్ ముక్తాఫలంవాస్ఫుట విద్రుమస్థం
తతోనుకుర్యాద్విశదస్యతస్యాః తామ్రోష్ఠపర్యస్తరుచః స్మితస్య


పార్వతీదేవి చిరునవ్వుతో పోల్చదగినది పెదవికి సాటి ప్రపంచంలో లేదు. ఒకవేళ ఉన్నదంటే, చిగురుటాకుమీది పూవు పగడంమీది ముత్యం పోలవచ్చు.

(తరువాయి 45-వ పేజీలో)


స్వాతంత్ర్య దినోత్సవ సందేశం [ఆగస్ట్ 15]



తమిళనాడు ముఖ్యమంత్రి
శ్రీ సి. ఎన్. అణ్ణాదురై



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి



మైసూర్ ముఖ్యమంత్రి
శ్రీ ఎస్. నిజలింగప్ప



స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు

ఆగస్టు 5 వ తేదీ ఆకాశవాణి వివిధ కేంద్రాలు ఏర్పాటుచేసిన కార్యక్రమ వివరాలివి.

హైదరాబాద్

ఉదయం 6.51 స్వాతంత్ర్య గేయాలు

మధ్యాహ్నం 2.0 ఇం యస్ మార్చ్‌ట్యూన్స్
సమర్పణ: ఎల్. రాజన్న

రాత్రి 7.15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి
[ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి]

7.45 మణి కింకిణి సంగీత రూపకం
సమర్పణ: పి. విశ్వనాథం

విజయవాడ

ఉదయం 6.52 స్వాతంత్ర్య గేయాలు

7.30 సౌవర్ణ సందేశం సంగీత రూపకం
రచన వింజమూరి శివరామారావు
సమర్పణ: ఎస్. సూర్యనారాయణమూర్తి

మధ్యాహ్నం 2.01 మాతృవందనం
పిల్లల ప్రత్యేక కార్యక్రమము
సమర్పణ: యేడిద కామేశ్వరరావు

సాయంకాలం 6.30 ఆంధ్రరాష్ట్రములో స్వాతంత్ర్యసిద్ధి
సమర్పణ: జి. సత్యనారాయణ

రాత్రి 8.15 కుసుమాంజలి
కరుణశ్రీ రామభద్రరావు
డా॥ జి. వి. కృష్ణారావు

మద్రాస్

ఉదయం 6.45 ఇన్ప సుదంందిరం సంగీత రూపకం

8.30 భారతయుగం రూపకం
రచన: అదుణగిరి

10.30 మోహనకృ_నవు రూపకం
రచన: సమర్పణ; గుహన్

రాత్రి 6.45 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము
శ్రీ సి. ఎన్. అణ్ణాదురై
తమిళనాడు ముఖ్యమంత్రి)

7.15 స్వాతంత్ర్యదినం—సింహావలోకనము
ప్రసంగం
కె. సత్యనారాయణ

8.30 గోపాలకృష్ణ భారతి కృతులు
యెట్టయాపురం వి. నరసింహన్
ఎన్. నటరాజన్

బెంగుళూర్

రాత్రి 6.15 స్వాతంత్ర్యము — దాని తాత్పర్యము
ప్రసంగం (ఉర్దూ)
మొహమద్ అలీ
[మైసూరు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి]

8.30 స్వాతంత్ర్య సంకల్ప పద్యరూపకం
రచన: డా॥ జి. ఎస్. శివరుద్రప్ప
సంగీతం: కె. ఎల్. కె. శాస్త్రి

ఉదయం 6.50 రాష్ట్రవందన

మధ్యాహ్నం 1.30 వనితావిహార
స్త్రీల ప్రత్యేక కార్యక్రమము

2.00 'నవజీవన' సంక్షిప్త శబ్ద చిత్రం

రాత్రి 8.00 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము
శ్రీ ఎస్. నిజలింగప్ప
(మైసూరు రాష్ట్ర ముఖ్యమంత్రి)

9.30 వి. దొరైస్వామి అయ్యంగార్: వీణ



"పతాక వందనం" చిత్రకారుడు: మారేమంద శ్రీనివాసరావు

ప్రసార విశేషాలు



మణీ కృష్ణస్వామి (అగస్ట్ 5



నజీర్ జియారుద్దీన్‌ఖాన్ డాగర్, నజీర్ ఫయాజుద్దీన్‌ఖాన్ డాగర్ (అగస్ట్ 12)

అఖిల భారత సంగీత కార్యక్రమము

శ్రీ మణీ కృష్ణస్వామి గొప్ప విద్యాంసులైన మైసూర్ వరదాచారి, బూదలూర్ కృష్ణమూర్తి శాస్త్రిగళ్, మైసూరు వాసుదేవాచారియర్, ముడికొండాన్ వెంకటరామ అయ్యర్, టి. కె. జయరామ అయ్యర్, మునిసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్ మున్నగువారి వద్ద శిక్షణను పొంది గొప్ప నిపుణతను పొందిరి. మణీ కృష్ణస్వామి గారి గాత్ర సంగీతమును అగస్టు 5 వ తేదీ రాత్రి 9-30 గంటలకు వినవచ్చును.

నజీర్ జియారుద్దీన్ ఖాన్‌డాగర్, నజీర్ ఫయాజుద్దీన్ ఖాన్‌డాగర్ ఆలాప్, ద్రుపద్ సంగీత సంప్రదాయానికి చెందిన వారు వీరు. తమ సోదరులైన నజీర్ అమీనుద్దీన్ ఖాన్ డాగర్, కీ|| శే|| నజీర్ మొయినుద్దీన్ ఖాన్‌డాగర్‌ల వద్ద సంగీతము వల్యసించి ఆలాప్, ద్రుపద్, ధమ్మార్ ఆలాపించుటలో కళ నేర్పరులు. వీరిరువురి గాత్ర సంగీతమును అగస్టు 12వ తేదీ రాత్రి 9 30 గంటలకు వినవచ్చును.

జీవితం నేర్పిన పాఠాలు

(ప్రసంగం)

పాఠశాల, ఉపాధ్యాయులు నేర్పు పాఠములకన్న వారివారి జీవితములు వారలకు నేర్పు పాఠములే గొప్పవి. పత్రికా రచయితగా జీవితం తనకు నేర్పిన పాఠాలనుగూర్చి శ్రీ వి. ఆర్. నార్ల గారు విజయవాడకేంద్రమునుండి అగస్టు 8 వ తేదీ రాత్రి 8-15 గంటలకు ప్రసంగించెదరు.

వరహామిహిరుడు

(నాటిక)

గొప్పఖగోళశాస్త్రజ్ఞుడగు వరాహ మిహిరుని జీవితము నాధారముగాజేసికొని కొండూరి వీరరాఘవాచార్యులు రచించిన "వరాహ మిహిరుడు" అను నాటిక విజయవాడ కేంద్రమునుండి అగస్టు 9 వ తేదీ రాత్రి 8-00 గంటలకు వినవచ్చును. ఈ నాటికను హైదరాబాద్, విశాఖపట్టణము కడప కేంద్రాలనుండికూడ వినవచ్చును.

రైలు ప్రయాణం

(ప్రసంగం)

కొందరు రైలు ప్రయాణీకులు తాము వెళ్ళవలసిన సమయానికి ఒక గంట ముందే వచ్చి, ఇతరులతో బాతాఖానీ చేయుచో, లేక యే పుస్తకము చూచుచో, లేక కాఫీహోటలుకు పోవుచో కాలము వెళ్ళబుచ్చుదురు. మరి కొందరు సరిగ్గా ఆ సమయానికి వచ్చి ఏ పెండ్లిబుట్టలకొనో, లేక గొడుగులతోనో వచ్చి, ఇతరులను త్రోసుకొనుచు రైలెక్కుదురు నిత్యజీవితములో హాస్యరస ఘట్టములలో నొకటైన "రైలు ప్రయాణము"నుగూర్చి ముని మాణిక్యం నరసింహారావు అగస్టు 6 వ తేదీ రాత్రి 7 45 గంటలకు హైదరాబాద్ కేంద్రమునుండి ప్రసంగించెదరు.

మద్రాస్-బి

([illegible])

[illegible] కి.సై.)

[illegible] తప్ప మిగతా రోజులు (శనివారం [illegible])

ఉ॥ 7-[illegible] నుండి [illegible]

[illegible] నుండి [illegible]

మ॥ [illegible] నుండి [illegible]

సా॥ [illegible] నుండి [illegible]

(శనివారములు మాత్రమే రా॥ [illegible]-30 నుండి 11-15)

[వివరాలు [illegible] పేజీలో]

హైదరాబాద్-ఎ

245.9 మీ (1220 కి.సై.)

మీడియంవేవ్ (ఎ)

ఉ॥ 7-00 నుండి 8-30

10-15 నుండి 12-30

మ॥ 2-[illegible] నుండి 5-30

సా॥ 6-30 నుండి 10-40

(శనివారములు మాత్రమే రా॥ [illegible]-30 నుండి 11-[illegible])

[వివరాలు 48-వ పేజీలో]

తిరుచ్చి-బి

202.7 మీ (1480 కి.సై.)

మీడియంవేవ్ (బి)

ఉ॥ 7-00 నుండి 8-[illegible]

10-15 నుండి 12-30

మ॥ 2-00 నుండి 5-[illegible]

[illegible] [illegible] నుండి [illegible]

([illegible])

[[illegible]]

దక్షిణాది: ప్రత్యేక వార్తా ప్రసారాలు

ప్రతిదినము ఉదయం 6-4[illegible] ప్రత్యేక వార్తా ప్రసారము

(ఢిల్లీ కేంద్రమునుండి ప్రసారమగు ఈ కార్యక్రమము మద్రాస్-బి, హైదరాబాద్ ఎ, విజయవాడ, తిరుచ్చి, బెంగుళూరు కేంద్రములు రిలే చేస్తాయి.)

వారంలో శనివారము తప్ప మిగతా రోజులలో

ప్రతిరోజూ రా॥ 10-30 గంటలకు ప్రత్యేక వార్తా ప్రసారము

శనివారం రా॥ 11-00 ప్రత్యేక వార్తా ప్రసారము

ఢిల్లీ కేంద్రమునుండి ప్రసారమగు పై రెండు కార్యక్రమాలు హైదరాబాద్ ఎ, విజయవాడ, మద్రాస్ బి, తిరుచ్చి, బెంగుళూరు, భద్రావతి, కేంద్రములు రిలే చేస్తాయి.

వివిధ భాషలలో వార్తా ప్రసారాలు

తెలుగు

ఉ॥ 7-00 నుండి 7-15 వరకు
మ॥ 1-50 నుండి 2-00 వరకు
సా॥ 7-00 నుండి 7-15 వరకు

హిందీ

ఉ॥ 6-35 నుండి 6-40 వరకు
ఉ॥ [illegible]-15 నుండి [illegible]-30 వరకు
ఉ॥ 10-50 నుండి 10-55 వరకు
మ॥ 1-40 నుండి 1-50 వరకు
మ॥ 3-35 నుండి 3-40 వరకు
సా॥ 6-05 నుండి 6-10 వరకు
రా॥ 8-15 నుండి 8-30 వరకు
రా॥ 10-45 నుండి 10-50 వరకు
[శనివారంలో రా॥ 11-05 నుండి 11-10 వరకు]

ఆంగ్లం

ఉ॥ 6-40 నుండి 6-45 వరకు
ఉ॥ 9-00 నుండి 9-15 వరకు
ఉ॥ 10-55 నుండి 11-00 వరకు
మ॥ 1-30 నుండి 1-40 వరకు
మ॥ 3-30 నుండి 3-35 వరకు
సా॥ 6-00 నుండి 6-05 వరకు
రా॥ 9-00 నుండి 9-15 వరకు
రా॥ 10-[illegible] నుండి 11-[illegible] వరకు
[శనివారంలో రా॥ 11-00 నుండి 11-05 వరకు]

[illegible]

[illegible]
[illegible]
[illegible]

మంగళవారం ఆగస్టు 1

శక 1889 — శ్రావణ 10

హైదరాబాదు-ఎ

ఉ॥ ప్రసారము I

408.4 మీ (734 కిలోసై)

[89.42 మీ (3355 కిలోసై)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]

[49.02 మీ (6120 కిలోసై
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు]

[42.02 మీ (7140 కిలోసై)
మ॥ 11.45 నుండి 12.05 వరకు]
మ॥ 1.30 నుండి 2.30 వరకు

[62.50 మీ (4800 కిలోసై
సా 5.30 నుండి 10.40 వరకు]

6.00* వందేమాతరం, మంగళధ్వని
కార్యక్రమ వివరాలు
6.10 భక్తిరంజని
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 [illegible]
7.00 తెలుగులో వార్తలు
7.15 విజయవాడనుంచి
7.45 సుగమ సంగీత్ †
8.30 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 విజయవాడ నుంచి
9.00* వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
11.45 ఉన్నత పాఠశాలలకు
విజ్ఞానశాస్త్ర పాఠము
IX తరగతి
విద్యుత్ ప్రేషణము
ప్రశ్నవేదిక
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III
12.30* కార్మికుల కార్యక్రమము
ఉత్తరాల నుంచి
మధుర గీతం †
భారీపరిశ్రమల రక్షణ
ప్రసంగం
1.00 వనితావాణి
(విజయవాడనుండి రిలే)
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రగీతాలు †
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
గానసుధ †
2.10 For the High School
English lesson
for Class X
presented by
the Central Institute of
English, Hyderabad
2.30* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV
5.30 [illegible]
5.35 లలిత సంగీతం:
ఎమ్. శాంత
5.50 వాద్య సంగీతం:
ఎస్. రాజన్న
6.00 [illegible]
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ)
(హైదరాబాద్, కడపల నుండి)
6.25 కుటుంబ ప్రణాళిక,
విశేష కార్యక్రమం
6.35 గ్రామస్థుల రేడియో గోష్ఠి
ప్రశ్నోత్తరాలు
వ్యవసాయాభివృద్ధి
సంభాషణ
ధరలు, వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 తిలక్‌పై ప్రసంగము
7.25 విరామ సంగీతం
7.30 రేడియో వార్తావాహిని
7.45 మనదేశములోని యాత్రా
స్థలాలు
ప్రసంగం
ఎస్. కృష్ణమూర్తి
7.55 విరామ సంగీతం
8.00 మీరు కోరిన పాటలు †
8.30 Radio News Reel
(relay from Delhi)
8.40 వాద్య సంగీతం †
8.50 Today in Parliament
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 నాదోపాసన
సంగీత రూపకము
10.30 ఆంగ్లంలో వార్తలు
10.35 హిందీలో వార్తలు
10.40 వాతావరణ సూచన,
కార్యక్రమాలు, ప్రసార సమాప్తి

కడప

281.1 మీ (900 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు
ఆదివారమునకు మాత్రము
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

[illegible] మీ (900 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

విజయవాడ

[illegible] మీ (840 కిలోసై)

ఉ॥ ప్రసారము I
6.00* వందేమాతరం, మంగళధ్వని,
కార్యక్రమ వివరాలు
6.10 భక్తిరంజని
వెంకటాద్రిస్వామి కీర్తనలు
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
(హైదరాబాద్ నుండి రిలే)
6.50 జానపద గీతాలు
6.55 విరామ సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7.15 వేమూరి వనజాక్షి: స్తోత్రం
7.45 సంగీతశిక్షణ (జానపదగీతాలు)
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 కె. యజ్ఞనారాయణ: వయొలిన్
9.00 ప్రసార సమాప్తి

11.45* ఉన్నత పాఠశాలలకు
(హైదరాబాద్ నుండి రిలే)
12.05 ప్రసార సమాప్తి
ప్రసారము III
12.30* కార్మికుల కార్యక్రమము
(హైదరాబాద్ నుండి రిలే)
1.00 వనితావాణి
స్త్రీల కార్యక్రమము
పాట
ఇతిహాసాలలోని స్త్రీలు-ఉష
ప్రసంగం
వార్తావళి, సంగీతం

హైదరాబాదు-బి

మ॥ ప్రసారము II
283 మీ (1060 కిలోసై)
2.00* శమనలాల్ మెండోలిన్
2.10 ఉర్దూలో వార్తలు
2.20 కన్నడ పాటలు
2.30 స్త్రీల కార్యక్రమము (హిందీ)
3.00* ప్రసార సమాప్తి
సా॥ ప్రసారము III
8.00* మరాఠీ శ్రోతలకు
8.30 సుబద్ధ సంగీత్ †
రంగారావు కావడబరి
8.45 ఆంటోనీ మాథ్యూస్: వయొలిన్
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూ కార్యక్రమము
10.00* ఆనవజమన.
ప్రసార సమాప్తి

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)
వివిధభారతి (రిలే)
(వివరాలు 48-వ పేజీలో)

1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన
2.01 చిత్రతరంగిణి: ఫిల్మ్ సంగీతం
2.10 For the High Schools
(relay from Hyderabad)
2.30 ప్రసార సమాప్తి

ప్రసారము IV
5.30* ప్రారంభ ప్రకటనలు
5.35 లలితసంగీతం,
ఎమ్. వి. రమణమూర్తి
పురాణ కాలక్షేపం:
(రామాయణమునుండి)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 కార్యక్రమ వివరాలు
6.25 ప్రకటించబడును
6.30 [illegible]
(పశ్నలు, జవాబులు
గ్రామీణ రేడియోగోష్ఠి
ఈ నెల డెల్టా పరిచేల పనులు
పరిచయం
మార్కెట్టు ధరలు
వాతావరణ వివరాలు
7.00 తెలుగులో వార్తలు
7.15 లోకమాన్య తిలక్
ప్రసంగం
వై. కామేశ్వరరావు
7.30 రేడియో వార్తావాహిని
7.45 చిత్రతరంగిణి: ఫిల్మ్ సంగీతం†
8.00 ఉభయకుశలోపరి.
శ్రోతల ఉత్తరాలకు జవాబులు
8.15 Tagore as a Painter
talk by
M. N. Chattopadhyaya
8.30 ఢిల్లీ నుండి రిలే
8.40 ప్రాదేశిక సుగమ సంగీత్†
8.50 Today in Parliament
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Tilak--
The Epistolarian
feature
(relay from Delhi)
10.00 వేమూరి వనజాక్షి: స్తోత్రం
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణం, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

[illegible] మీ (1500 కిలోసై)
వివిధభారతి (రిలే)
(వివరాలు 48-వ పేజీలో)

* వాతావరణ సూచన   † గ్రామఫోన్ రికార్డ్   ‡ స్టూడియో రికార్డింగ్

మంగళవారం ఆగస్టు 1

శక 1889 శ్రావణ 10

మద్రాస్-ఎ

415.7 మీ (720 కిలోసై)
ఉ॥ 6-00 నుండి 11-00 వరకు
మ॥ 11.55 నుండి 2-10 వరకు
సా॥ 5-30 నుండి రా॥ 12-00 వరకు
60.98 మీ (4920 కిలోసై)
ఉ॥ 6-30 నుండి 9-15 వరకు
41.90 మీ (7160 కిలోసై)
మ॥ 11-55 నుండి 2-10 వరకు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6-45 నుండి రా॥ 11-00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని
6.05 [illegible]
6.30 నేటి కార్యక్రమ వివరాలు, వాతావరణ సూచన
6.35 [illegible]
6.41 విరామ సంగీతం
6.45 సంగీతానుభూతి
మదురై సోమసుందరం
7.15 తమిళములో వార్తలు
7.30 అఖిలభారత నాటకము (తమిళం)

సంతానలోక

8.30 సంగీతమంజరి
8.45 గీతమంజరి
9.15 భవాని నటేశన్: వీణ
9.45 రాజం పుష్పవనం
10.30 [illegible]
10.55 ఆంగ్లములో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.55 ప్రాంతీయ [illegible]
12.00 కార్మికుల కార్యక్రమము
12.30 పాటలు (తమిళం)
1.00 [illegible] (హిందీ)
1.30 [illegible]
1.45 [illegible]
కొండుట్టువెత్తకల్
1.55 [illegible]
2.00 తమిళములో వార్తలు
2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30 భవాని నటేశన్: వీణ
6.00 [illegible]
6.05 ప్రాంతీయ [illegible]
6.15 చిత్రగానం
కొడిమలర్
[illegible] దైవము
మోటార్ సుందరం పిళ్ళై
చిన్నంజిరు [illegible]
దైవత్తాయ్, [illegible]
6.35 లోకమాన్య తిలక్ ప్రసంగం (తిరుచ్చినుండి రిలే)
6.45 కాపుకట్టి చత్రం
సీరియల్ నాటకం
7.15 తమిళములో వార్తలు
7.30 వ్యాఖ్యానములు (తిరుచ్చినుండి రిలే)
8.00 కోటీశ్వర అయ్యర్ కృతులు: ఎస్. ఎన్. రాందాస్
8.30 Quiz
8.45 [illegible] నాటకం
రచన: [illegible]
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 టి. ఆర్. [illegible] (తిరుచ్చినుండి రిలే)
9.30 చిత్రగానం
[illegible]
[illegible]
[illegible]
కాదలిక్క నేరమిల్లై
మనిదన్ [illegible]
[illegible]
11.00 [illegible]
[illegible] వి. సుందరాంబాళ్
11.30 హిందూస్థాని సంగీతం
రాగం: [illegible]
12.00 [illegible], ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలోసై)

6.30 మద్రాస్ ఎ [illegible]
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ [illegible]
7.00 [illegible]
7.15 సంగీతమంజరి
ఎన్. రత్నం
7.30 మద్రాస్ ఎ [illegible]
8.00 ఆంగ్లంలో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలోసై)

11.55 మద్రాస్ ఎ [illegible]
1.00 Music Potpourri
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలోసై)
[సా॥ 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపైగూడా]

5.30 Rita Saldanha (Soprano)
John Vigor (Tenor)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ [illegible]
6.15 [illegible]
6.30 వాతావరణ సూచన
స్థానిక ప్రకటనలు,
[illegible] వార్తలు
కార్యక్రమ వివరాలు
6.45 వాద్య సంగీతం:
వీణ: గోటువాద్యం
7.00 తెలుగులో వార్తలు
7.5 పుస్తక పరిచయము
సమీక్షకులు:
డి. చిన్నికృష్ణయ్య
7.30 [illegible]
8.30 మద్రాస్ ఎ [illegible]
8.30 Radio News Reel (relay from Delhi)
8.40 విరామ సంగీతం
8.50 Today in Parliament (relay from Delhi)
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Star time in Paris†
Della Canzone Italiana:
Potpourri
San Reno 1966
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన,
[illegible], ప్రసార సమాప్తి

మద్రాస్-సి

[illegible] మీ ([illegible] కిలోసై)
[illegible]
[illegible]

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I
తరంగదైర్ఘ్యం: 375 మీ (800 కిలోసై)

6.30 వందేమాతరం, మంగళధ్వని,
సుప్రభాత, [illegible],
వాతావరణ సూచన
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 కార్యక్రమ వివరాలు
6.50 [illegible]
7.10 [illegible]
7.40 బజారు ధరలు
7.45 కన్నడములో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 సంస్కృతపాఠము
8.30 రాజలక్ష్మి శ్రీనివాసన్: గాత్రం
8.40 బజారు ధరలు
8.50 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30 వనితావిహార
1.00 [illegible]
1.10 కన్నడములో వార్తలు
1.20 రాజలక్ష్మి శ్రీనివాసన్: గాత్రం
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 రాజలక్ష్మి శ్రీనివాసన్: గాత్రం
2.00 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

3.00 ఉన్నత పాఠశాలలకు
3.30 ప్రసార సమాప్తి

ప్రసారము IV

5.30 కార్మికుల కార్యక్రమము
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానికప్రకటనలు
వాతావరణ సూచన (కన్నడ)
6.10 [illegible]
6.15 మనోయవాతు
6.25 బృందగానం†
6.35 ప్రదేశ సమాచార
6.45 చిత్రగీతాలు†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 లోకమాన్య తిలక్‌పై
ప్రసంగము (కన్నడము)
8.13 వాద్యసంగీతం†
8.15 For the Universities
8.30 ఢిల్లీనుండి రిలే
8.40 వాద్యసంగీతం†
8.45 [illegible]: ఎమ్. ఎస్. [illegible]
8.50 Today in Parliament
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 సమాచార దర్శన
9.25 వాద్య సంగీతం†
9.30 ఎమ్. ఎస్. సెల్వపుత్రై
అయ్యంగార్: గాత్రం
10.35 వాతావరణ సూచన,
[illegible], ప్రసార సమాప్తి

∇ సమయ సూచన † గ్రామఫోన్ రికార్డు § స్టూడియో రికార్డింగ్

బుధవారం అగస్టు 2

శక 1889 శ్రావణం 11

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
[89.42 మీ (3355 కిలోసై)
ఉ॥ 6-00 నుండి 7-45 వరకు]
[49.02 మీ (6120 కిలోసై)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు]
[42.02 మీ (7140 కిలోసై)
మ॥ 11-4 నుండి 12-05 వరకు]
[మ॥ 12-30 నుండి 2-30 వరకు
[62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40]

ఉ॥ ప్రసారము I

6.00ఉ వందేమాతరం, మంగళధ్వని
కార్యక్రమ వివరాలు
6.10 భక్తిరంజని
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 కార్యక్రమ [illegible]
7.00 తెలుగులో వార్తలు
7.15 శాస్త్రీయ సంగీతం [illegible]
7.45 సుగమ సంగీతం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 నందాలాల్ [illegible]
9.00 [illegible]
[illegible]

మ॥ ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు
[illegible]
[illegible]
[illegible]
సమర్పణ: [illegible]
[illegible]
రచన: [illegible]
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III

12.30 కార్మికుల కార్యక్రమము
(విజయవాడనుండి రిలే)
1.00 మహిళా సమాజం
స్త్రీల కార్యక్రమము
శ్రోతలుకోరిన పాట
స్త్రీల సహకార సంఘముతో
పరిచయము
మాటా మంతి
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రసంగీతం
1.50 తెలుగులో వార్తలు

2.00 [illegible] సంగీతం,
[illegible]
[illegible] ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30సా స్థానిక ప్రకటనలు
5.35 లలితసంగీతం:
కె. [illegible]
5.50 వర్తమానవిషయాలు
డి. ఆర్. జయదేవ్
[illegible]
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ)
(హైదరాబాద్, గుల్బర్గా కేంద్రాలనుండి)
6.25 సంక్షిప్తప్రకటనలు,
వినోద సంగీతం
6.30 వ్యవసాయదారుల విషయాలు
వ్యవసాయమైన పాలఉత్పత్తి.
తీసుకోవలసిన జాగ్రత్తలు
ప్రసంగం
కె. మురళీధరరావు
భూసార రక్షణ-వాలుగట్లు
ధరలు, వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగుబాట
(విజయవాడనుండి రిలే)
7.30 [illegible]
7.45 చిత్రసంగీతం
[illegible] జరుగుతున్న
సంఘటనలు
ప్రసంగం
7.55 [illegible] సంగీతం
8.00 నాటిక
(మద్రాస్‌నుండి రిలే)
9.00 [illegible] శాస్త్రం
9.[illegible] Today in Parliament
9.[illegible] [illegible] వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 National programme of talks:
"Indian Sculptures"
Bronze Icons
(relay from Delhi)
9.45 షేక్ [illegible]
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 హిందీలో వార్తలు
10.40 [illegible] సంగీతం,
[illegible], ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు
ఆదివారములు మాత్రము
ఉ॥ 8.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

విజయవాడ

8 ?.1 మీ (840 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6.00ఉ వందేమాతరం, సుప్రభాతము.
ప్రసార విశేషాలు
6.10 భక్తిరంజని
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 [illegible]
6.55 పిల్లల సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7.15 హైదరాబాద్ రిలే
7.45 హిందీ పాఠము
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 హైదరాబాద్ రిలే
9.00 ప్రసార సమాప్తి

ప్రసారము II

11.45 ఉన్నతపాఠశాలలకు
(హైదరాబాద్‌నుండి రిలే)
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III

12.30 కార్మికుల కార్యక్రమము
ఫిల్మ్ సంగీతం
కొండపల్లి బొమ్మలు
ప్రసం
ఎ. [illegible]
విశేషాలు

హైదరాబాద్-బి

[illegible] మీ ([illegible] కిలోసై)

మ॥ ప్రసారము I

2.02మ చిత్రసంగీతం
2.10 ఉర్దూలో వార్తలు
2.20 సుగమ సంగీత్
2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ)
2.50 సుగమ సంగీత్
3.00మ ప్రసార సమాప్తి

రా॥ ప్రసారము II

8.00రా కన్నడ శ్రోతలకు
8.15 మరాఠీ శ్రోతలకు
8.30 షేక్ దావూద్: తబ్లా
9.00 ముబల్
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూలో కార్యక్రమము
10.00రా జనగణమన,
ప్రసార సమాప్తి

హైదరాబాద్-సి

345.9 మీ (1220 కిలోసై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 48-వ పేజీలో]

1.00 మహిళా సమాజం
స్త్రీల కార్యక్రమము
(హైదరాబాద్‌నుండి రిలే)
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 [illegible] సంగీతం,
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30సా స్థానిక ప్రకటనలు
5.35 లలిత సంగీతం, వర్తమానవిషయం
(హైదరాబాద్‌నుండి రిలే)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 వాద్య బృందము
6.25 ప్రకటనపంజరము
6.30 పంట సీమలు
విస్తరణ కార్యకర్తలకు విజ్ఞప్తి
అరటి పూవులు, గెలలు
పతనం
అరటిచెట్లపై గెలల జాగ్రత్త
పరిచయము
గానవదగేయం
మార్కెట్టు ధరలు
వాతావరణ వివరాలు
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగుబాట
7.30 [illegible] సమీక్ష
సమీక్షకులు:
ఎమ్. [illegible]
7.50 ఈ నెలపాట
7.55 [illegible]
కె. వెంకటేశ్వరరావు
8.00 నాటిక
(మద్రాస్‌నుండి రిలే)
9.00 [illegible]
ఫిల్మ్ సంగీతం
9.10 Today in Parliament
9.10 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 National programme of talks
(relay from Delhi)
9.45 అమృత వర్షిణి
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

250 మీ (1200 కిలోసై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 48-వ పేజీలో]

బుధవారం ఆగస్ట్ 2

శక 1889 శ్రావణ 11

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)
ఉ॥ 6.00 నుండి రా॥ 11-00 వరకు
మ॥ 11-55 నుండి 2-10 వరకు
సా॥ 5-30 నుండి రా॥ 12-00 వరకు
60.98 మీ (4920 కిలోసై)
ఉ॥ 6-30 నుండి 9-15 వరకు
41.90 మీ (7160 కిలోసై)
మ॥ 11-55 నుండి 2-10 వరకు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6-45 నుండి రా॥ 11-00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళవాద్యం
6.05 తుదిప్పాడల్‌గళ్
6.20 నేటి కార్యక్రమ వివరాలు, వాతావరణ సూచన
6.25 [illegible]
6.40 వివాహ సంగీతం
6.45 వాద్యగోష్ఠి
7.15 తమిళములో వార్తలు
7.30 [illegible] †
తిరువెంగాడు ఎ. సుబ్రహ్మణ్య పిళ్ళై: నాదస్వరం
8.15 రామస్వామి శివన్ కృతులు: కె. లక్ష్మణన్
8.45 చిత్రగానం †
9.15 అలందూర్ నటరాజన్ వయొలిన్
9.45 వాద్యసంగీతం: [illegible]
10.30 కాంచీపురం పుష్పకోటి ముదలియార్: గాత్రం
10.30 [illegible]
10.55 ఆంగ్లములో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.55 ప్రాంతీయ సెయిదిగళ్
12.00 కార్మికుల కార్యక్రమము
12.30 పాటకులకు (తమిళం)
1.00 [illegible] [illegible]
1.30 వాద్యగోష్ఠి
1.45 చిత్రగానం
మిండన్[illegible]
1.55 [illegible]
2.00 తమిళములో వార్తలు
2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30 వంశిత పాఠము
5.45 రూపకం (తమిళం)
6.00 విరామ సంగీతం
6.05 ప్రాంతీయ సెయిదిగళ్
6.15 చిత్రగానం †
నాన్ అళ్ల యిట్టాల్, సి
పర్ణాల్ పనిత్తిరుం, ముగరాశి
పొద్దై తెరియుదు పార్
పార్ మగళే పార్
మతల్క ముదియువా
6.45 అలందూర్ ఎన్. నటరాజన్: వయొలిన్
7.15 తమిళములో వార్తలు
7.30 వ్యవసాయదారులకు (తిరుచ్చినుండి రిలే)
8.00 నాటిక (తమిళం)
8.15 Radio News Reel (relay from Delhi)
8.30 కె. లక్ష్మణన్: గాత్రం
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ప్రసంగం (తమిళం) పులవర్ కె గోవిందన్
9.30 సెందలిర్: కొత్తపాటలు
9.45 వాద్యసంగీతం
ఎన్. కేశి: వేణువు
10.00 కాంచీపురం పుష్పకోటి ముదలియార్: గాత్రం
10.30 చిత్రగానం †
ఆండవన్ కట్టళై
జగదల ప్రతాపన్
కొడుత్తు వైత్తవళ్
అన్పేవా, కుడుంబత్తలైవన్
అదై యిల్లాం కట్టుదోహా
అరుణగిరి నాథర్
11.00 టి. ఎమ్. సౌందరరాజన్:
జి. రామయ్యా: వయొలిన్
కె ఎస్. చెల్లప్ప మృదంగం
ఆర్. వి. పక్కిరిస్వామి: మోర్సింగ్
12.00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలోసై)

6.00 మద్రాస్ ఎ నుండి
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ నుండి
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత [illegible]
బెంగుళూర్ [illegible] అమ్మాళ్
7.20 మద్రాస్ ఎ నుండి
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలోసై)

11.55 మద్రాస్ ఎ నుండి
1.00 Light music from France †
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలోసై)
సా [5-30 నుండి 6-45 వరకు 60.98 మీటర్లపై గూడా]

5.30 Star time in Paris †
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ సెయిదిగళ్
6.15 విరామ సంగీతం
6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు కార్యక్రమ వివరాలు
6.45 మద్రాస్ ఎ నుండి
7.00 తెలుగులో వార్తలు
7.15 చిత్రగానం †
7.30 గీతమాలిక
8.00 ఫోటో పరిమళ్ నాటిక
తమిళ మాతృక,
ఎ. కె ఎమ్. స్వామి
తెలుగు సేత:
టి. వి రామాచారి
8.30 వాద్యగోష్ఠి
8.50 Today in Parliament (relay from Delhi)
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 National programme of talks "Indian Sculptures" Bronz Icons (relay from Delhi)
9.45 మద్రాస్ ఎ నుండి
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

[illegible]-సి

38.5 మీ (1550 కిలోసై)
([illegible] (రిలే))
[[illegible] [illegible] కేంద్రం]

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I
491.8 మీ (610 కిలోసై)

6.30 వందేమాతరం, మంగళధ్వని సుప్రభాత, [illegible] వాతావరణ సూచన
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 కార్యక్రమ వివరాలు
6.50 గీతారాధన
7.10 జానకి సుబ్రహ్మణ్యం: గాత్రం
7.40 జానపద గీతాలు
7.45 కన్నడములో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 గానవిహార
8.30 శకుంతలా గురురాజ్: గాత్రం
8.40 జానపద గీతాలు
8.50 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
(బెంగుళూరు మాత్రమే)

12.30 బి. ఎస్ రాజా అయ్యంగార్
1.10 కన్నడములో వార్తలు
1.20 శకుంతలా గురురాజ్, గాత్రం
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 శకుంతలా గురురాజ్: గాత్రం
2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము III
(బెంగుళూరు భద్రావతి)

3.00 ఉన్నత పాఠశాలలకు
3.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 కార్మికుల కార్యక్రమము
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు వాతావరణ సూచన (ఆంగ్లం)
6.10 సరోద్ †
6.15 సౌహార్ద్ర సాంస్కృతిక కార్యక్రమము (ఉర్దూ)
6.30 సుగమ సంగీత †
6.35 ప్రదేశ సమాచార
6.45 చిత్రగీత †
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 రూపకం (కన్నడం)
8.15 గీతగుచ్ఛ
8.30 జానకి సుబ్రహ్మణ్యం: గాత్రం
8.50 Today in Parliament
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 చిత్రగీత †
9.30 [illegible]
9.50 కె. తమాదేవి: వీణ
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

గురువారం ఆగస్టు 3

శక 1888 శ్రావణ 12

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
[89.42 మీ (3355 కిలోసై)
ఉ॥ 6-00 నుండి 7-45 వరకు]
[49.02 మీ (6120 కిలోసై)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు]
[42.02 మీ (7140 కిలోసై)
మ॥ 11.45 నుండి 12-05 వరకు]
మ॥ 12.10 నుండి 2.20 వరకు
[62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40వరకు]

ఉ॥ ప్రసారము I

6-00 వందేమాతరం, ముఖ్యకార్యక్రమ వివరాలు
6-10 భక్తిరంజని
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 సూక్తి ముక్తావళి (విజయవాడనుండి రిలే)
6-50 కార్యగోష్ఠి :
7-00 తెలుగులో వార్తలు
7-15 విజయవాడ వర్తి
7-30 సంస్కృత పాఠము
7-45 సుగమ సంగీత్
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 హిందీలో వార్తలు
8-30 విజయవాడ వర్తి
9-00 కార్యక్రమ సూచన, ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11 45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే)
12 05 ప్రసార సమాప్తి

ప్రసారము III

12-30 కార్మికుల కార్యక్రమము
మీకు తెలుసా:
మధురగీతం

1.00 వి. ఎస్. అనంతరావు, వీణ
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 చిత్రసీమ
1-50 తెలుగులో వార్తలు
2.00 కార్యక్రమ సూచన,
వి. ఎస్. అనంతరావు, వీణ
2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5-30 స్థానిక ప్రకటనలు
పంచాయత్ సమితి: బ్లాక్
మహిళామండలితో పరిచయము
5-50 బాలానందం
సీటి కాజవ కథ
బాలసంఘ వార్తలు
6-00 ఆంగ్లములో వార్తలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే)
6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం
6-30 గ్రామీణుల కార్యక్రమము
ఆంధ్రప్రదేశ్‌లో చెరకు అవకాశాలు ప్రసంగం
మాపూరు: నాడు-నేడు ప్రసంగం
ధరలు, వాతావరణము
7-00 తెలుగులో వార్తలు
7-15 తెలుగుబాట
7-30 క్రాంతిపథం
7-45 రాగం, తానం, పల్లవి
మండా రామశాస్త్రి: వేణువు
8-30 Radio News reel
8-40 లలిత సంగీతం:
ఘంటసాల; కమలాచంద్రబాబు
8-50 Today in Parliament
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఢిల్లీనుండి రిలే
9-30 Debate (relay from Delhi)
10-00 వి. జ. కయ్యా: గాత్రం
10-30 ఆంగ్లములో వార్తలు
10-35 హిందీలో వార్తలు
10-40 కార్యక్రమ సూచన, జాతీయగీతము, ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు
ఆదివారమున మాత్రము
ఉ॥ 6-30 నుండి రాత్రి 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6-00 వందేమాతరం, ఉపోద్ఘాతం, ప్రసార విశేషాలు
6-10 భక్తిరంజని :
భీష్మస్తవం, సామగాన ప్రియో దాహరణ
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 సూక్తి ముక్తావళి
6-50 బజారు ధరలు
6-55 విరామ సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7-15 షేక్ నాగూర్ సోదరులు: నాదస్వరం
7-30 సంస్కృత పాఠము (హైదరాబాద్‌నుండి రిలే)
7-45 సంగీత శిక్షణ: దేశభక్తి గేయం
8-00 ఆంగ్లములో వార్తలు
8-15 హిందీలో వార్తలు
8-30 వి. జగన్నాథన్: గాత్రం
9.00 ప్రసార సమాప్తి

ప్రసారము II

11.45 For Upper Primary Schools
12-05 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

ప్రసారము I
283. మీ (1060 కిలోసై)

2.00 ఖయాం హుస్సేన్: సారంగి
2-10 ఉర్దూలో వార్తలు
2-20 మరాఠీ పాటలు
2 30 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ)
2-50 సుగమ సంగీత్
3-00 ప్రసార సమాప్తి

ప్రసారము II

8.00 ప్రసంగం (హిందీ) హర్షనంద "ప్రవాసి"
8-15 చిత్రపట్ సే
8-45 నగరవాణి (నగరంలో ఈ వారము)
9.00 ఖయాం హుస్సేన్ సారంగి
9-15 ఉర్దూలో వార్తలు
9-30 ఉర్దూ కార్యక్రమము
10-00 జాతీయగీతము ప్రసార సమాప్తి

హైదరాబాద్-సి

265.9 మీ (1130 కిలోసై)
(వివిధభారతి సర్వీసు)
[వివరాలు 48-వ పేజీలో]

ప్రసారము III

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే)
1-00 షేక్‌నాగూర్ సోదరులు: నాదస్వరం
1-30 ఆంగ్లములో వార్తలు
1-40 హిందీలో వార్తలు
1-50 తెలుగులో వార్తలు
2-00 కార్యక్రమ సూచన, ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5-30 స్థానిక ప్రకటనలు
5 35 గ్రామలక్ష్మి
బాలవిహార్ (హైదరాబాద్‌నుండి రిలే)
6-00 ఆంగ్లములో వార్తలు
6-05 ప్రాంతీయ వార్తలు
6-15 నాట్య స్పందన
6-25 ప్రకృతి పలుకును
6-30 కర్షకులకు
కృషి విజ్ఞానం
ప్రదర్శన క్షేత్రాలను ఎలా నడపాలి: పరిచయం
మాపూరిలో ప్రదర్శన క్షేత్రం: పరిచయము
జానపదగేయము
మార్కెట్టు ధరలు
వాతావరణ వివరాలు
7-00 తెలుగులో వార్తలు
7 15 తెలుగుబాట
7-30 క్రాంతిపథం
7-45 రాగం, తానం, పల్లవి:
8 30 Radio News Reel
8-40 చిత్రతరంగిణి: శిల్ప సంగీతం
8-50 Today in Parliament
9-00 ఆంగ్లములో వార్తలు
9-15 ఢిల్లీనుండి రిలే
9-30 Debate (relay from Delhi)
10-00 ఎం. జగన్నాథన్: గాత్రం
10-30 ఆంగ్లములో వార్తలు
10-35 జాతీయగీతము ప్రసార సమాప్తి

విశాఖపట్నం-బి

200 మీ (1500 కిలోసై)
వివిధభారతి (బి)
[వివరాలు 48-వ పేజీలో]

• కథానిక/సూచన   † గ్రామఫోన్ రికార్డ్   ‡ స్ఫూర్తిసౌ రికార్డింగ్

గురువారం ఆగస్టు 3

శక 1889 శ్రావణ 12

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)
ఉ॥ 6-00 నుండి 11-00 వరకు
12.30 *కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే)
1.00 వి. ఎస్. అనంతరావు: వీణ
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రసీమ†
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణసూచన, వాద్య సంగీతం†
2.10 For the High School
English lesson for Class XI
presented by the Central Institute of English, Hyderabad
2.30* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV
5.30* స్థానిక ప్రకటనలు
5.35 లలితసంగీతం:
కోవెల శాంత
5.50 పద్యపఠనం:
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపల మాత్రమే)
6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం
6.30 వ్యావసాయిక విషయాలు
కుటుంబనియంత్రణ, అవశ్యకత, సంభాషణ
తెల్లకంకి నివారణ పద్ధతులు: సంభాషణ
ధరలు, వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 ఆత్మకథ:
మహాత్ముని స్వీయచరిత్ర పఠనము
7.30 కొండా వెంకటప్పయ్యపంతులు ప్రసంగం
7.40 విరామ సంగీతం
7.45 చిత్రసీమ†
8.00 For the Universities (relay from Vijayawada)
8.30 Sports round-up (relay from Delhi)
8.40 చిత్రసీమ
8.50 Today in Parliament
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 జానపదగేయాలు
9.45 తనమయి (మద్రాస్‌నుండి రిలే)
10.00 శాంతా చక్రవర్తి, స్తోత్రం
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 హిందీలో వార్తలు
10.40 వాతావరణసూచన, జనగణమన, ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ ప్రసారము I
6.00* వందేమాతరం, మంగళధ్వని, ప్రసార వివరాలు
6.10 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే)
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తి ముక్తావళి
6.50 బజారు ధరలు
6.55 విరామ సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7.15 హైదరాబాద్ వలె
7.30 సంస్కృత పాఠము (హైదరాబాద్‌నుండి రిలే)
7.45 సంగీత శిక్షణ (పునియుక్తతం)
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 హైదరాబాద్ వలె
9.00* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
11.45* ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే)
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III
12.30 కార్మికుల కార్యక్రమము
పిల్పు స గీతం;
ధర్మ సందేహాలు
1.00 చిత్ర తరంగిణి- ఫిల్మ్ సంగీతం
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
2.01 వాద్యసంగీతం
2.10 For high Schools (relay from Hyderabad)
2.30 ప్రసార సమాప్తి

ప్రసారము IV
5.30* స్థానిక ప్రకటనలు
5.35 లలిత సంగీతం: పద్యపఠనం (హైదరాబాద్‌నుండి రిలే)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 వాద్య బృందం
6.25 ప్రకటింపబడును
6.30 పంటసీమలు
కృషి విజ్ఞానం
కూరపాదుల పెంపేడి
ఊరుమాడి: మంగళగిరి
పరిచయములతో కూడిన కార్యక్రమం
7.00 తెలుగులో వార్తలు
7.15 గాంధీజీ ఆత్మకథ పఠనము (హైదరాబాద్‌నుండి రిలే)
7.30 దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు ప్రసంగం
రావూరి వెంకటేశ్వరరావు
7.45 దేశభక్తి గేయాలు
8.00 For the Universities
Galsworthy's sympathy with the vouth and beauty as depicted in Modern Comedy
talk by Prema Nandkumar
Social life of the Upper middle class in Galsworthy's "Forsyte Saga"
talk by K. Viswanatham
8.30 ఢిల్లీనుండి రిలే
8.45 గానసుధ
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 ఆంధ్రప్రదేశ్ జానపదగేయాలు (హైదరాబాద్‌నుండి రిలే)
9.45 తనమయి
సాహిత్య కార్యక్రమము (మద్రాస్‌నుండి రిలే)
10.00 భక్తిరంజని:
నామావళి
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 జనగణమన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

మ॥ ప్రసారము I
283 మీ (1060 కిలోసై)
2.00* హస్సన్ మొహమ్మద్: శాస్త్రీయ గానం
2.10 ఉర్దూలో వార్తలు
2.20 సుగమ సంగీత్
2.30 బచ్చోంకేలియే
3.00* ప్రసార సమాప్తి

రా॥ ప్రసారము II
8.00* కన్నడ శ్రోతలకు
8.30 మ. చాహే గీత్
9.00 సంగీత శిక్ష
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూలో కార్యక్రమము
10.00* జనగణమన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసై)
వివిధభారతి (రిలే)
[వివరాలు 48-వ పేజీలో]

విజయవాడ—బి

200 మీ (1500 కిలోసై)
వివిధభారతి (రిలే)
(వివరాలు 48-వ పేజీలో)

సోమవారం అగస్టు 14

శక 1889 శ్రావణ 23

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)
ఉ॥ 6.00 నుండి 11.00 వరకు
మ॥ 11.55 నుండి 2.10 వరకు
సా॥ 5.30 నుండి 12.00 వరకు
60.98 మీ (4920 కిలోసై)
ఉ॥ 6.30 నుండి సా॥ 9.15 వరకు
41.90 మీ (7160 కిలోసై)
మ॥ 11.55 నుండి 2.10 వరకు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6.45 నుండి రా॥ 11.00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళగానం
6.05 తుదిప్పొదల్‌గళ్
6.30 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణసూచన
6.35 అరుళ్ వాక్కు
6.40 విరామ సంగీతం
6.45 సంగీతామృతం: షేక్ చిన్నమౌలా సాహెబ్: నాదస్వరం
7.15 తమిళములో వార్తలు
7.30 మారెళ్ల కేశవరావు వయొలిన్
8.45 చిత్రగానం
9.15 నాటిక (తమిళం)
9.45 సంగీతమంజరి
10.00 విశాలాక్షి సూర్యనారాయణన్
10.30 మధురగీతం
10.55 ఆంగ్లములో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.55 ప్రాంతీయ సెయిదిగళ్
12.00* కార్మికుల కార్యక్రమము
12.30 పాఠశాలలకు (తమిళం)
1.00 మాదర్ నిజప్పు స్త్రీలకు
1.30 వాద్యగోష్ఠి
1.45 చిత్రగానంగీ†
1.55 వాతావరణ సూచన
2.00 తమిళములో వార్తలు
2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30* సంగీత పాఠము
5.45 రూపకము (తమిళం)
6.00 విరామ సంగీతం
6.05 ప్రాంతీయ సెయిదిగళ్
6.15 చిత్రగానంగీ†
6.45 మారిముత్తా పిళ్ళై కృతులు సి. గిరిజ
7.15 తమిళములో వార్తలు
7.30 వ్యవసాయదారులకు (తిరుచ్చినుంచి రిలే)
8.00 శ్రోతలు కోరిన పాటలు
8.30 ఉత్సాహ ప్యోగానం
8.45 సంస్కృత పాఠము
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ప్రసంగం (తమిళం)
9.30 గాంధీజీ ఆత్మకథ పఠనము (తమిళం)
9.45 రాగం, తానం, పల్లవి ఆర్. కె. శ్రీకంఠన్
10.30 చిత్రగానం
11.00 విశాలాక్షి సూర్యనారాయణన్: గాత్రం
11.00 సామాజిక†
12.00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలోసై)

6.00 మద్రాస్ ఎ రిలే
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 ఆశైకోర్కొలం: సమర్పణ, పి. సుబ్బయ్య
7.30 మద్రాస్ ఎ రిలే
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలోసై)

11.55 మద్రాస్ ఎ రిలే
1.00 Capital symphony orchestra†
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలోసై)
(సా 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపై కూడా)

5.30* Sonny Rollins Tenor Saxophone†
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ రిలే
6.15 విరామ సంగీతం
6.20 వాతావరణసూచన స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు కార్యక్రమ వివరణ
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 చిత్రగానం†
7.30 గీతమాలిక
8.00 Focus: a causerie on men and matters
8.15 వాద్య సంగీతం† వయొలిన్ యుగళం
8.30 Sports round-up (relay from Delhi)
8.45 వాద్యసంగీతం వీణ, గోటువాద్యం
8.50 Today in Parliament
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Tryst with destiny feature (relay from Delhi)
10.00 భక్తిరంజని
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణసూచన, జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-సి

193.5 మీ (1550 కిలోసై)
వివిధభారతి (రిలే)
(వివరాలు 48-వ పేజీలో)

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I
491.8 మీ (610 కిలోసై)
భద్రావతి: 375 మీ (800 కిలోసై)

6.30* వందేమాతరం, మంగళధ్వని సుప్రభాత, విచారదీప్తి, వాతావరణసూచన
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 కార్యక్రమ వివరణ
6.50 గీతారాధన
7.10 టి. ఎన్. తాతాచార్, ఎమ్. ఎన్. సుబ్రహ్మణ్యం: వయొలిన్ యుగళం
7.45 కన్నడంలో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 గాంధీజీ ఆత్మకథ పఠనము
8.30 సిద్ధరాం జంబల్ దిన్ని: గాత్రం
8.40 వాద్య సంగీతం†
8.50 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
(బెంగుళూరు మాత్రమే)

12.30* రాజలక్ష్మి రామారావు: గాత్రం
1.00 గానామృతం†
1.10 కన్నడములో వార్తలు
1.20 హిందీగీత్
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 హిందీ భజన్
2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

3.00* ఉన్నత పాఠశాలలకు
3.30* ప్రసార సమాప్తి

ప్రసారము IV

5.30* కార్మికుల కార్యక్రమము
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు వాతావరణసూచన (ఆంగ్లం)
6.10 సాధన తరంగ†
6.15 ప్రసంగం (ఉర్దూ)
6.25 కన్నడ గీతావళి†
6.35 ప్రదోష సమాచార
6.45 చిత్రగీత†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 శ్రోతలుకోరిన పాటలు
8.30 ఢిల్లీనుండి రిలే
8.40 కొరికె†
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 Interview with Prof. H. H. Anniah Gowd
9.25 వాద్యసంగీత†
9.30 సంగీత రూపకం
10.00 గానవాహిని
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

మంగళవారం ఆగస్టు 15

శక 1889 శ్రావణ 24

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిల్స్)

[89.42 మీ (3355 కిలోసైకిల్స్) ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]
[49.02 మీ (6120 కిలోసైకిల్స్) ఉ॥ 8.[illegible]0 నుండి 9.00 వరకు]
[42.[illegible]2 మీ (71[illegible]0 కిలోసైకిల్స్) మ॥ 12.30 నుండి 2.[illegible]0 వరకు]
[62.50 మీ (48.00 కిలోసైకిల్స్) సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు]

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, [illegible] కార్యక్రమ వివరాలు

6.10 భక్తిరంజని (విజయవాడనుండి రిలే)

6.40 ఇంగ్లీషులో వార్తలు

6.[illegible] మహాత్ముని సూక్తావళి

6.[illegible] స్వాతంత్ర్య గేయాలు

7.[illegible] తెలుగులో వార్తలు

7.15 విజయవాడ వరి

7.45 సుగమ సంగీతం

8.00 ఇంగ్లీషులో వార్తలు

8.15 హిందీలో వార్తలు

8.30 సౌరభ సందేశం, సంగీతరూపకం (విజయవాడనుండి రిలే)

9.00 వాద్యసంగీతం [illegible], ప్రసారం [illegible]

మ॥ ప్రసారము II

12.30 కార్మికుల కార్యక్రమము
ఉత్తరాలనుంచి
పారిశ్రామిక రంగములో
పురోభివృద్ధి రూపకం
పరిశ్రమలు—మన ఆర్థికస్థితి, ప్రసంగం

1.00 వనితావాణి (విజయవాడనుండి రిలే)

1.30 ఇంగ్లీషులో వార్తలు

1.40 చిత్రసీమలో

1.50 తెలుగులో వార్తలు

2.00 వాద్యసంగీతం [illegible]
ఇండియన్ మార్చ్ ట్యూన్స్,
సమర్పణ, ఎల్. రాయన్న

2.10 లలితసంగీతం

2.30 ప్రసారం సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 స్థానిక ప్రకటనలు

5.35 ఉజ్జీవం: కథాకాలక్షేపం (విజయవాడనుండి రిలే)

6.00 ఇంగ్లీషులో వార్తలు

6.05 ప్రాంతీయ వార్తలు

6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, ఢిల్లీ సూత్రకేంద్రాలనుండి)

6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం

6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి
ప్రగతి పథములో వ్యవసాయ రంగము: రూపకం
రచన, అ. భరద్వాజ
సమర్పణ, ఎస్. వి. ఎస్. ప్రసాదరావు

7.00 తెలుగులో వార్తలు

7.15 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి
(ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి)

7.30 రేడియో వార్తావాహిని

7.45 మురళీ కిరీ, సంగీతరూపకం
సమర్పణ, పి. విశ్వనాథం

8.00 సినిమా గీతాలు

8.30 Radio News Reel (relay from Delhi)

8.40 వాద్య సంగీతం

9.00 ఇంగ్లీషులో వార్తలు

9.15 ఢిల్లీనుండి రిలే

9.30 విజయవాడ రిలే

10.30 ఇంగ్లీషులో వార్తలు

10.35 హిందీలో వార్తలు

10.40 జనగణమన, ప్రసారం సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసైకిల్స్)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు
ఆదివారాలలో మాత్రము
ఉ॥ 8.30 నుండి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసైకిల్స్)

సా॥ 5.[illegible] నుండి రా॥ 10.40 వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిల్స్)

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు

6.10 భక్తిరంజని

6.40 ఇంగ్లీషులో వార్తలు

6.45 మహాత్ముని సూక్తావళి (హైదరాబాద్‌నుండి రిలే)

6.50 జనరంజని గీతాలు

6.52 స్వాతంత్ర్య గేయాలు

7.00 తెలుగులో వార్తలు

7.15 ప్రకటింపబడును

8.00 ఇంగ్లీషులో వార్తలు

8.15 హిందీలో వార్తలు

8.30 సౌరభ సందేశము, సంగీత రూపకము
రచన, వి. జమ్మూరి శివరామశాస్త్రి
సమర్పణ, ఎస్. సూర్యనారాయణమూర్తి

9.00 ప్రసారం సమాప్తి

మ॥ ప్రసారము III

12.30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే)

1.00 వనితావాణి
స్త్రీల కార్యక్రమం
"వందనవనం" నాటిక

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసైకిల్స్)

ప్రసారము I

2.00 చమన్‌లాల్, మెండోలిన్

2.10 ఉర్దూలో వార్తలు

2.20 కన్నడ పాటలు

2.30 స్త్రీల కార్యక్రమము (హిందీ)

3.00 ప్రసారం సమాప్తి

ప్రసారము III

8.00 మరాఠీ శ్రోతలకు

8.30 జనవరాణ్ రాజ్‌కుమార్, ఖయాల్
శంగుబాయ్ హంగల్, ఖయాల్

9.15 ఉర్దూలో వార్తలు

9.30 ఉర్దూలో వార్తలు

10.00 జనగణమన, ప్రసారం సమాప్తి

హైదరాబాద్-సి

(245.9 మీ (1220 కిలోసైకిల్స్)
వివిధభారతి (రిలే)
[వివరాలు 48-వ పేజీలో]

1.30 ఇంగ్లీషులో వార్తలు

1.40 హిందీలో వార్తలు

1.50 తెలుగులో వార్తలు

2.00 వాద్యసంగీతం, సూచన,

2.01 మాతృవందనం:
పిల్లల ప్రత్యేక కార్యక్రమము
సమర్పణ, ఏడిద కామేశ్వరరావు

2.30 [illegible]

[illegible] IV

5.[illegible] స్థానిక ప్రకటనలు

5.35 ఉజ్జీవం: కథాకాలక్షేపం, ప్రయాగ

5.50 పురాణ కాలక్షేపం, [illegible]నుండి

6.00 ఇంగ్లీషులో వార్తలు

6.05 ప్రాంతీయ వార్తలు

6.15 [illegible]

6.25 ప్రకటింపబడును

6.30 [illegible]
ఆహార రంగములో
స్వాతంత్ర్య సిద్ధి
సమర్పణ, జి. [illegible]నారాయణ

7.00 తెలుగులో వార్తలు

7.15 స్వాతంత్ర్యదినోత్సవ సందేశము
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి
(హైదరాబాద్‌నుండి రిలే)

7.30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే)

7.45 హైదరాబాద్ రిలే

8.00 [illegible]
(శ్రోతల ఉత్తరాలకు [illegible])

8.15 కుసుమాంజలి,
సమర్పణ, తాడుదూరి రామభద్రరావు
డా॥ జి. వి. కృష్ణారావు

8.30 Radio News Reel (relay from Delhi)

8.40 ప్రాదేశిక సుగమ సంగీతం

9.00 ఇంగ్లీషులో వార్తలు

9.15 ఢిల్లీనుండి రిలే

9.30 షేక్ చిన్నమౌలానా సాహెబ్ నాదస్వరం

10.30 ఇంగ్లీషులో వార్తలు

10.35 జనగణమన, ప్రసారం సమాప్తి

విజయవాడ—బి

300 మీ (1500 కిలోసైకిల్స్)
వివిధభారతి (రిలే)
[వివరాలు 48-వ పేజీలో]

మంగళవారం ఆగస్టు 15

శక 1889 శ్రావణ 24

మద్రాస్—ఎ

416.7 మీ (720 కిలో సై)
ఉ॥ 6.00 నుండి 11.00 వరకు
మ॥ 11.55 నుండి 2.10 వరకు
సా॥ 5.30 నుండి రా॥ 12.00 వరకు
60.98 మీ (4920 కిలో సై)
ఉ॥ 6.30 నుండి 9.15 వరకు
41.90 మీ (7160 కిలో సై)
మ॥ 11.55 నుండి 2.10 వరకు
60.98 మీ (4920 కిలో సై)
సా॥ 6.45 నుండి రాత్రి 11.00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని
6.05 [illegible]
6.30 నేటి కార్యక్రమ వివరాలు, వాతావరణ సూచన
6.35 [illegible]
6.43 విరామ సంగీతం
6.45 అన్నమదండిరం, సంగీత రూపకం
7.15 తమిళములో వార్తలు
7.30 కారక్కురిచ్చి అరుణాచలం: నాదస్వరం
8.30 భారతయుగ : రూపకం రచన: అరుణశ్రీ
8.45 [illegible]
9. 5 ఆర్ పట్టమ్మాళ్: వీణ
9.45 అన దా బాలసుబ్రహ్మణ్య :
10.30 మోహనక సవు: రూపకం రచన: సమర్పణ: [illegible]
10.45 [illegible]
10.55 ఆంగ్లములో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.55 ప్రాంతీయ వార్తావిశేషాలు
12.00 కార్మికుల కార్యక్రమము
12.30 సూర్యకాంతి ప్రత్యేక కార్యక్రమము (తిరుచ్చినుండి రిలే)
1.00 [illegible]
1.30 కావ్య గోష్ఠి
1.45 చిత్రగానం
1.55 వాతావరణ సూచన
2.00 తమిళములో వార్తలు
2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30* ఆర్. పట్టమ్మాళ్: వీణ
6.00 విరామ సంగీతం
6.05 ప్రాంతీయ వార్తావిశేషాలు
6.15 స్వాతంత్ర్యదినోత్సవ సందేశము శ్రీ సి. ఎన్. అణ్ణాదురై (మద్రాస్ ముఖ్యమంత్రి)
7.00 స్వాతంత్ర్య గీతాలు
7.15 తమిళములో వార్తలు
7.30 [illegible] (తిరుచ్చినుండి రిలే)
8.00 యాన్‌పెట్ర సుదందిరం రూపకము సమర్పణ. జి. [illegible]
8.30 Quiz
8.45 వాద్య సంగీతం: క్లారినెట్
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్
9.45 చిత్రగానం†
11.00 సామాజిక†
11.30 హిందుస్థానీ సంగీతం లలితా శివరాం
12.00 [illegible]. ప్రసార సమాప్తి

మద్రాస్—బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలో సై)

6.00 మద్రాస్ ఎ వలె
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ వలె
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీతమంజరి
7.30 మద్రాస్ ఎ వలె
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలో సై)

11.55 మద్రాస్ ఎ వలె
1.00 Tchaikowsky Mozartiana Suite†
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలో సై)
[సా॥ 5-30 నుండి 6-45 వరకు 60.98 మీటర్లపై కూడా]

5.30* Handel Manuel (Piano)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ వలె
6.15 విరామ సంగీతం
6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, [illegible] వార్తలు, కార్యక్రమ వివరాలు
6.45 మద్రాస్ ఎ వలె
7.00 తెలుగులో వార్తలు
7.15 స్వాతంత్ర్యదినం సింహావలోకనము ప్రసంగం కె. సత్యనారాయణ
7.30 గీతమాలిక
8.00 సుబ్రహ్మణ్య భారతి కృతులు: యెట్టియాపురం ఎ. నరసింహన్ ఎన్. నటరాజన్
8.30 Radio News Reel (relay from Delhi)
8.40 విరామ సంగీతం
8.45 వాద్యసంగీతము: క్లారినెట్
8.50 Today in Parliament (relay from Delhi)
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Twenty Years of Freedom feature by Melville De Mellow (relay from Delhi)
10.15 Pop session†
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, జాతీయగీతము, ప్రసార సమాప్తి

మద్రాస్—సి

193.5 మీ (1550 కిలో సై)
[illegible] (రిలే)
[illegible]

బెంగుళూరు

[illegible] మీ ([illegible] కిలో సై)

ఉ॥ ప్రసారము I

6.30 వందేమాతరం, మంగళధ్వని, సుప్రభాత, విశ్వశాంతి, వాతావరణ సూచన
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 కార్యక్రమ వివరాలు
6.50 రాష్ట్రవందన
7.10 సంధ్యావందనం శ్రీనివాసరావు
7.40 [illegible]
7.45 కన్నడములో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 సంస్కృత పాఠము
8.20 హెచ్. ఆర్. లీలావతి: గాత్రం
8.40 [illegible]
8.50* ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II (బెంగుళూరు మాత్రమే)

12.30 వనితావిహార
1.00 గానసుధ†
1.10 కన్నడములో వార్తలు
1.20 హెచ్. ఆర్. లీలావతి: గాత్రం
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 హెచ్. ఆర్. లీలావతి: గాత్రం
2.30* [illegible] "నవజీవన" సంక్షిప్త శబ్ద చిత్రం (కన్నడం)
3.30* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III (బెంగుళూరు, భద్రావతి)

5.20* కార్యక్రమ [illegible]
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు వాతావరణ సూచన [illegible]
6.10 క్లారినెట్†
6.15 [illegible]
6.25 బృందగాన
6.35 ప్రదేశ సమాచార
6.45 చిత్రగీతె†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 స్వాతంత్ర్య దినోత్సవ సందేశము
8.10 వాద్యశ్రీ†
8.15 విశ్వవిద్యాలయాలకు
8.30 Radio News Reel
8.40 వాద్యశ్రీ†
8.45 సవనుమ: [illegible]
8.50 వాద్యసంగీత†
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 సమాచార తత్వ
9.25 వాద్య సంగీత†
9.30 కె. దొరైస్వామి అయ్యంగార్: వీణ
10.35 వాతావరణ సూచన, జాతీయగీతం. ప్రసార సమాప్తి

ప్రసంగములు

హైదరాబాద్

ఆగస్టు 1 మంగ రా 7-45 మన దేశములోని యాత్రాస్థలాలు:
ప్రసంగం
ఎన్. కృష్ణమూర్తి

„ 2 బు సా 6-30 స్వచ్ఛమైన పాల ఉత్పత్తి తీసుకో
వలసిన జాగ్రత్తలు
ప్రసంగం
కె. మురళీధరరావు

„ 4 శు రా 9-30 మనుచరిత్ర రస సమీక్ష:
ప్రసంగం
కె. వి. ఎన్. శాస్త్రి

„ 6 ఆది రా 7-45 నిత్యజీవితములో హాస్యరస ఘట్టాలు
రైలు ప్రయాణం:
ప్రసంగం
ముదిమాణిక్యం నరసింహారావు

విజయవాడ

ఆగస్టు 1 మంగ రా 7 15 లోకమాన్య తిలక్:
ప్రసంగం
వై. కామేశ్వరరావు

„ 6 ఆది ఉ 7-30 మహామహోపాధ్యాయ
తాతా సుబ్బరాయశాస్త్రి
ప్రసంగం
పేరి వెంకటేశ్వరశాస్త్రి

„ 7 సోమ రా 7-45 ఆంధ్రదేశముపై రవీంద్రుని
ప్రభావము:
ప్రసంగం
ఆచంట జానకిరాం

మద్రాసు

ఆగస్టు 3 గు మ 2-00 సుఖజీవనానికి విజ్ఞానం సాధించి
పెట్టినవి: టెక్స్టయిల్స్:
ప్రసంగం
ఎమ్. సత్యవతి
మీకేమి తెలుసు: మావారి గురించి-ఊర్మిళ
ప్రసంగం
కె. రామలక్ష్మి

„ 11 శు మ 2-40 మనదేశములోని ప్రాచీన కళలు
శైవమతం బౌద్ధమతం
ప్రసంగం
కె. నంబిరాయశర్మ

నాటికలు, రూపకములు

హైదరాబాద్

ఆగస్టు 13 ఆది మ 1-00 "స్వరాజ్యం-సౌభాగ్యం" రూపకం

„ 15 మంగ మ 12-30 పారిశ్రామిక రంగములో పురోభివృద్ధి
రూపకం

„ 5 శని మ 12-30 సీతావతి సీరియల్ నాటిక
రచన: సమర్పణ: నందూరి విఠల్

„ 12 శని మ 12-30 సీతావతి సీరియల్ నాటిక
రచన: సమర్పణ: నందూరి విఠల్

విజయవాడ

ఆగస్టు 4 శు మ 11-45 భారత చారిత్రక వైభవం
బ్రిటిష్ యుగములో రూపకం

„ 6 ఆది ఉ 8-30 "ధ్రువ" సంగీత నాటిక
పాల్గొనువారు: మల్లాది సోదరులు

„ 9 బు మ 12-30 కూడవెట్టు-మేడకట్టు నాటిక
రచన: వక్కా వెంకటేశ్వరరావు

„ 12 శని రా 7-45 వెయిటింగ్ రూమ్ నాటిక
రచన: పింగళి శ్రీనివాసరావు

మద్రాసు

ఆగస్టు 2 బు రా 8-00 ఫోటో పరిమళ నాటిక
తమిళమాతృక: ఎ. కె. ఎమ్. స్వామి
తెలుగుసేత: టి. వి. రాఘవాచారి

„ 6 ఆది మ 2-00 మధ్యమ వ్యాయోగము నాటిక
రచన. వై. సత్యనారాయణస్వామి

షష్టి పూర్తి నాటిక
రచన: [illegible]

„ 7 సోమ రా 9-30 [illegible] నాటిక
రచన: [illegible]

సంగీత కచేరీలు

హైదరాబాద్

ఆగస్టు	3	గురు	రా	7.45	రాగం, తానం, పల్లవి: మండా బలరామశర్మ: వేణువు
,,	5	శని	మ	2.30	పి. కుప్పుస్వామి: వయొలిన్
,,	6	ఆది	ఉ	8.30	సంగీతామృతం: టి. విశ్వనాథన్: వేణువు
,,	9	బుధ	రా	9.45	మారెళ్ళ కేశవరావు: వయొలిన్
,,	11	శు	రా	7.30	టి. టి. సీత: గాత్రం పి. కుప్పుస్వామి: వయొలిన్ ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం

విజయవాడ

ఆగస్టు	4	శు	రా	7.30	సుకర్తి హుస్సేన్ సాహెబ్: నాదస్వరం ఈమని ... వయ్య: డోలు
,,	6	ఆ	రా	9.45	నల్లాన్ చక్రవర్తుల ... : గాత్రం పి. పా. ... రంగరాజు: వయొలిన్ కె. హనుమంతరావు: మృదంగం
,,	10	గు	రా	7.4	రాగం, తానం పల్లవి: ఎమ్. వి. రమణమూర్తి: గాత్రం ఏన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్ ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం

మద్రాసు

ఆగస్టు	2	బు	రా	11.00	టి. ఎమ్. సౌందరరాజన్: గాత్రం జె. రామయ్య: వయొలిన్ కె. ఎస్. చెల్లప్ప: మృదంగం ఆర్. వి. పక్కిరిస్వామి: మోర్సింగ్
,,	3	గు	రా	8.0	టి. వి. రత్నం: గాత్రం టి. కేశవులు: వయొలిన్ పి. శ్రీనివాసన్: మృదంగం
,,	4	శు	రా	9.5	టి. కె. రంగాచారి: గాత్రం ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్ మద్రాస్ ఎ. కన్నన్: మృదంగం
,,	6	ఆ	ఉ	8.15	ఎ. సుందరేశన్: గాత్రం వి. ఎల్. వేదగిరి: వయొలిన్ కోయంబత్తూర్ ఎన్. రామస్వామి: మృదంగం
,,	7	సో	రా	9.45	రాగం, తానం, పల్లవి: మహారాజపురం సంతానం: గాత్రం ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్ మద్రాస్ ఎ. కన్నన్: మృదంగం ఆర్. ఎస్. కృష్ణమూర్తిరావు: ఘటం

మద్రాసు

,,	8	మం	రా	9.15	పి. ఎస్. వేదాచలం: గాత్రం వి. గోవిందస్వామి నాయకర్: వయొలిన్ పాల్ఘాట్ కుంజుమణి: మృదంగం కె. నారాయణస్వామి: ఘటం
,,	10			8.0	కడలూర్ ఎమ్. సుబ్రహ్మణ్యం: గాత్రం వి. ఎల్. వేదగిరి: వయొలిన్ మద్రాస్ ఎ. కన్నన్: మృదంగం ఎమ్. ఎస్. కందస్వామి: కంజీర
,,	11	శు	రా	9.15	ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ వెల్లూర్ రామభద్రన్: మృదంగం ఆలంగుడి రా. చందన్: ఘటం
,,	13	ఆది	ఉ	8.15	నాగర్‌కోయిల్ హరిహర అయ్యర్ వి. గోవిందస్వామి నాయకర్: వయొలిన్ మురళీధర కృష్ణన్: మృదంగం
,,	14	సో	రా	9.45	రాగం తానం, పల్లవి: ఆర్. కె. శ్రీకంఠన్: గాత్రం

బెంగుళూరు

ఆగస్టు	1	మం	రా	9.30	ఎమ్. ఎస్. సెల్వప్పిళ్ళై అయ్యంగార్: గాత్రం ఎ. వి. కృష్ణమాచార్: వయొలిన్ కె. ఎస్. గోపాలరావు: మృదంగం
,,	6	ఆ	ఉ	8.30	ఆర్. కె. శ్రీకంఠన్: గాత్రం జె. ఎల్. కాశీనాథశాస్త్రి: వయొలిన్ హెచ్. పి. రామాచార్: మృదంగం
,,	8	మం	రా	9.30	హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం గంగూబాయి హంగల్: కృష్ణా హంగల్ ఎ. ఖాదర్: సారంగి శేషగిరి కె. హంగల్: తబ్లా

తిరుచ్చి

ఆగస్టు	1	మం	రా	9.15	టి. ఆర్. నవనీతం: వేణువు
,,	9	బు	రా	9.45	వేదారణ్యం కనకాభిషేకం: వేణువు
,,	13	ఆ	మ	4.30	కుంభకోణం టి. ఎన్. నటరాజ శాస్త్రి: వయొలిన్ తంజావూరు ఆర్. రామమూర్తి: మృదంగం
,,	15	మం	రా	9.15	ఎ. కె. పి. నటరాజన్: క్లారినెట్

సంగీత శిక్షణ

[సీనియర్లకు]

(శని, ఆదివారములలో)

ఎవరి కై - దేవమనోహరి - చాపు

22.వ మేళకర్త జన్యం

ఆ:—స రి మ ప ద ని ని స
అవ:— స ని ద ని ప మ రి స

ప: ప ని ని ద దా నీ ; పా ;	; ; ; ; ; ద స ని ని	పా ; ; స ప ప మ రి రీ సా	స మ రి రి ప మ పా ; ; ;
ఎ . వ . . రి కై	అ . వ .	తా . ర . . . మె .	త్రి . . తి . వో
(2) ప ని ని ద దా దా స ని సా రి మ	రి సా ; ; ద ని పా స రి ని రి	స ని దా స ని నీ పా ; ప మ రి స	,,
ఎ . వ . . రి . . కై . .	. . అ . వ . .	. . తా . . . . ర మె . .	,,
ద ని సా . రి స ని దా స నీ నీ పా	ప మ ద ప మ రి రీ సా మ రి ప మ	రీ . మ రి సా ; ; రీ సా	స రి మా రీ రీ మా పా దా
ఇ . పు . డై . . . . . న	తె . . లు . . ప . వ . .	య్య . . రా .	మ . . య్యరా . మ .
(2) మ ప ద ని స రి స ని దా స ని	,,	రీ . మ రి సా ; ; రి మా ప మ	రి మ రి స ని స రి మ రి మా
ఇ . పు . . డై	,,	య్య . . రా . . .	మ . . . య్య . రా . . .
. ని పా .			ప మ ప ద
. న			మ . . .
అ: ; మా పా దా ; నీ ;	సా ; ; మ రి స నీ సా ;	రీ . రి ప మ రి ; రి సా రి	మా రి మ రి మ ప రి ప సా ;
అ వ ని కి	ర . . . మ్మ . . ని	వి ల . . చి న . .	. మ . హ . రా . . జు
; స ని ద ని నీ సా ; ;	స ని ద స ని నీ పా ; మా ;	; ప మ మ ద ప మ రీ రీ సా	రీ మా రీ రీ మా పా దా
ఎ . వ . డో .	వా . . . . ని కి	మొ . . . క్కె . . ద .	రా . . . మ . య్య .

ప్రసార విశేషాలు

ఆంధ్రులపై టాగూర్ ప్రభావము

(ప్రసంగం)

అనేక బెంగాలీ నవలలు తెలుగులో తర్జుమా చేయబడియున్నది. వీటినిబట్టి తెలుగుసాహిత్యముయొక్క గొప్పతన మెట్టిదో తెలియుచున్నది. టాగూర్ రచించిన అనేక బెంగాలీ నవలలు తెలుగులో తర్జుమా చేయబడియున్నవి. "ఆంధ్రులపై టాగూరు ప్రభావము"నుగూర్చి శ్రీ అచంట జానకిరాం విజయవాడ కేంద్రంనుండి ఆగస్టు 7వ తేదీ రాత్రి 7.45 గంటలకు ప్రసంగించెదరు.

బాలగంగాధర తిలక్

(ప్రసంగం)

లోకమాన్య బాలగంగాధర తిలక్ గొప్ప రచయితగా పేరుప్రఖ్యాతులు గాంచినట్టివారు. "భగవద్గీత"పై ఆయన చేసిన విమర్శనమే అందులకు నిదర్శనము. యేతిద కామేశ్వరరావు ఆగస్టు 1వ తేదీ రాత్రి 7.15 గంటలకు విజయవాడ కేంద్రం నుండి "లోకమాన్య తిలక్"ను గూర్చి ప్రసంగించెదరు. ఈ ప్రసంగము హైదరాబాద్, కడప, విశాఖపట్నం కేంద్రాలనుండి కూడ వినవచ్చును.

స్వాతంత్ర్య కాంక్ష

(ప్రసంగం)

బ్రిటిషుతో చాలకాలము పోరాడి, చివరకు 1947 ఆగస్టు 15వ తేదీన ఇండియాకు స్వాతంత్ర్యము లభించినది. ఆ కీర్తి గొప్పనాయకులగు తిలక్, బిపిన్ చంద్రపాల్, లాలాలజపతిరాయ్, అరవింద్ ఘోష్, మనదేశ పితామహుడగు మహాత్మా గాంధీ మున్నగువారలకే దక్కినది. "స్వాతంత్ర్య కాంక్ష" అను విషయంపై టి. శంకరరావు ఆగస్టు 14వ తేదీ ఉన్నత పాఠశాలల కార్యక్రమమున మధ్యాహ్నం 11.45 గంటలకు వినవచ్చును.



పి. కుప్పుస్వామి: వయొలిన్ (హైదరాబాద్, ఆగస్టు 5)

సాహిత్య విమర్శనం అంటే

"అమరేంద్ర"

సాహిత్య విమర్శన అంటే నా ఉద్దేశంలో రమణీయమైన ఒక కవితా దర్శనానికి కమనీయమైన వ్యాఖ్యానం.

కవి ఒక దట్టమైన అడవిని ఛేదించుకుంటూ దారులు వరుచుకుంటూ సాగిపోయి ఒక సమున్నత పర్వత శిఖరాన్ని అధిరోహించి ఎంతో అపూర్వమైన సుందరదృశ్యం దర్శించి తన శిల్ప సంపదతో దాన్ని పదర్శిస్తాడు. కవి తీసిన దారి వెంటనే పయనించి అతని దర్శనాన్ని అందుకొని, తన ఆనందాన్ని ఇతరులకు పంచియిచ్చే, సహృదయుడు విమర్శకుడు. రమణీయమైన కవితా దర్శనానికి కమనీయమైన వ్యాఖ్యాతలుగా వ్యవహరించే వారే ప్రశంసనీయులైన సాహిత్య విమర్శకులు.

విమర్శ అంటే చక్కగా తెలియటం అని అర్థం ఉన్నప్పటికీ నా సంగంలో ఒక భాగం సాహిత్య విమర్శ. రాగద్వేషరహితమైన సత్యాన్వేషణమే విమర్శకుని లక్ష్యం. విమర్శనమంటే "a disinterested endeavour to learn and propagate the best that is thought and known in the world" అని మాత్యూ ఆర్నాల్డు నిర్వచించాడు. ప్రపంచంలో ప్రచారమౌతున్న ఉత్తమ భావాలను నిర్లిప్త దృష్టితో గ్రహించి వాటిని ప్రచారం చెయ్యటం విద్యార్థి కర్తవ్యం. ఈ దృష్టినే సాహిత్యరంగం మీకి ప్రసరించి రచయితల ఉత్తమ భావాలను ఆకళింపు చేసుకుని వాటిని విపులీకరించి పాఠకులకు అందించడంకోసం సాహిత్య విమర్శకులు కృషిచేస్తారు. ఈ ప్రయత్నంవల్ల రచయితకీ చదువరికీ మధ్య ఒక సేతువు విమర్శకుడు నిర్మిస్తాడు.

తప్పులు వెదకటం

సాహిత్య విమర్శకు రసాస్వాదన మూ గుణదోష నిర్ణయమూ రెండు ముఖ్యమైన అంగాలు. సామాన్యంగా సాహిత్య విమర్శ అనగానే తప్పులు వెదకటమే ప్రధానంగా పెట్టుకున్న వ్యాపారంగా కొందరు భావిస్తారు. గుణ దోషాలను గురించి తన తీర్పు చెప్పటానికి ముందు విమర్శకుడు సహృదయుడై రచనను అస్వాదించాలి. నిరంతర అవ్యవధ రసాస్వాదనవల్ల అతని హృదయం మార్దవమూ వికాసమూ సంపాదించుకున్నప్పుడు సాహిత్య విమర్శనా వ్యాసంగంలో ప్రవేశించటానికి అతనికి అర్హత లభిస్తుంది. రచయిత ఉద్దేశం ఏమిటి? రచనలో అది ఎంతవరకూ నెరవేరింది? అనే విషయం గ్రహించటమే విమర్శకుడి ముఖ్యలక్ష్యం. దోషాలను ఎత్తిచూపటమేకాక గుణాలను ప్రస్తుతించటం కూడా విమర్శకుడి కర్తవ్యం. దోషాలను ఎత్తిచూపేటప్పుడు సభ్యతనూ సంయమాన్నీ ప్రదర్శించాలి. గుణాలను ప్రశంసించవలసినప్పుడు వెనకాడకూడదు. పొగడటంలోనూ తెగడటంలోనూ కూడా పరిమితిని పాటించాలి. ఎందులోనూ అతి పనికిరాదు. వ్యక్తిగతమైన అభిమానాలకూ, మాత్సర్యాలకూ, ద్వేషాలకూ విమర్శలో తావు ఇవ్వకూడదు. ఇటువంటి విశిష్ట దృష్టి విగ్రహమూ ప్రదర్శించగలిగినప్పుడే సాహిత్య విమర్శకుడు సత్యాన్వేషిగా తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించగలుగుతాడు. అప్పుడే విమర్శ కవి హృదయాన్ని ప్రతిఫలించే దర్పణం అవుతుంది. అప్పుడే కవితోపాటు సాహిత్య విమర్శకుడు పూజలు అందుకోగలుగుతాడు. కాళిదాసుతోపాటుగా మల్లినాథసూరినీ, షేక్స్పియర్‌తోపాటు బ్రాడ్లీ వంటి వారినీ సహృదయులు ఆదరపూర్వకంగా స్మరిస్తున్నారు.

ఉన్నతస్థాయి

అల్లాకాకుండా కొన్ని ప్రత్యేకమైన అభిమాన సిద్ధాంతాలూ, అభిప్రాయలూ ఏర్పరచుకుని, ఆ కొలతబద్దల ప్రకారం కావ్యాల విలువ కట్టడం సామంజసంకాదు. రంగుల కళ్ళజోడు తొడిగించి చూపినప్పుడు వస్తువు నిజస్వరూపం గోచరించదు. తరవాత కాలంలో ప్రచారంలోకి వచ్చిన సిద్ధాంతాల ప్రకారం పూర్వకవులను తూనిక వెయ్యటం, షేక్స్పియర్‌కు సామాన్యమూ పుటకట్ల విమానం లేదని, ఆయన సమకాలీన ప్రజాస్వామ్య సూత్రంలో విశ్వాసం లేదనీ అందువల్ల ఆయన నాటకాలు ఆధునిక కాలానికి పనికిరావనీ నిరసించటం సమర్థనీయం కాదు. కవి జీవించిన కాలమూ, ఆనాటి స్థితిగతులూ అప్పటి సమాజ స్వరూప స్వభావాలూ అర్థంచేసుకోవటం విమర్శకుడి కర్తవ్యం. కవి జీవించిన నాటి యుగధర్మం ఏమిటి? దానికి కవి ఎంతవరకూ లోబడివున్నాడు? ఎంతవరకూ ఆ ధర్మానికి అతీతంగా ప్రవర్తించాడు? అనే ప్రశ్నలకు తృప్తికరమైన సమాధానం పొందటంకోసం విమర్శకుడు కవి సజీవుడై మసలిన వాతావరణాన్ని అవగాహన చేసుకోవాలి. దేశకాలాల స్వరూపంతోపాటు కవి జీవిత గమనాన్ని కూడా విమర్శకుడు ఆకళించుకున్నప్పుడు ఏ సంఘటనల ప్రేరణవల్ల రచన వెలువడిందో గ్రహించగలుగుతాడు. అప్పుడు రచననుగురించి సమగ్రంగా తెలుసుకుని రచయిత హృదయాన్ని అవగాహన చేసుకోగలుగుతాడు. అంటే విమర్శకుడు సమాజచరిత్రమూ మనస్తత్వాన్నీ అధ్యయనంచేసి వాటి వెలుగును కావ్యంమీద ప్రసరింపజేసి సమగ్రమైన వ్యాఖ్యానం చెయ్యగలుగుతాడు. ఈ కృషి లోపించినప్పుడు సంకుచిత దృష్టి, పాక్షిక దృష్టి ఏర్పడి సాహిత్య విమర్శ తన లక్ష్యానికి దూరమైపోతుంది. రాగద్వేషప్రేరితమైన స్వీయాభిప్రాయ ప్రకటనంకంటే ఉన్నతమైన స్థాయిని అందుకున్నప్పుడే సాహిత్య విమర్శ ప్రయోజనకరంగా వుంటుంది.

నా దృష్టిలో సాహిత్య విమర్శ కూడా ఒక కళాస్వరూపమే. కొందరి సృజనశక్తి కావ్య నిర్మాణంలో ప్రకటితమైతే మరికొందరి సృజనశక్తి ఇతరులు నిర్మించిన కళాఖండాలలోని అందచందాలను దర్శించి విపులీకరించటంలో వ్యక్తమౌతుంది. సాహిత్య విమర్శనకూడా ఆనంద ప్రదమైన వ్యాసంగమే. వాల్మీకి కాళిదాసుల కావ్యశిల్పాన్ని పరామర్శిస్తూ రవీంద్రుడు రచించిన సాహిత్య విమర్శనలు చదువుతుంటే కావ్య చదువుతున్నంత ఆనందం కలుగుతుంది. ఆయనతోపాటు పుష్పకవిమానం ఎక్కి ప్రాచీన భావాల గగనవీధులలో విహరిస్తున్నట్టు మనసు అనుభూతి చెందుతుంది. పారిభాషిక పదాలూ పడికట్టురాళ్ళూ మనసుకి అడ్డు తగలవు. అల్లాగే సాహిత్య విమర్శ సరళమైన సుందరమైన శైలిలో కొనసాగితే చదువరులను ఆకర్షించి ఆదరించగలుగుతుంది. కథలూ, నవలలూ నాటకాలూ చదివే పాఠకుల్లో చాలామంది సాహిత్య విమర్శనంటే పెదమొగం పెడతారు. అటువంటివాళ్ళలో ఆలోచించే శక్తిగల కొందరినైనా ఆకర్షించేటట్టుగా సాహిత్య విమర్శనల రచన సరళంగా సహజ సుందరంగా

(తరువాయి ప్రక్క పుటలో)

కాళిదాసు ఉపమ

(6-వ పేజీ తరువాయి)

పార్వతీదేవికి నవయౌవనం తీర్చిదిద్దింది—ఏ ఏ అంగం ఎలా వుండాలో అలా తీర్చింది చిత్రకారుడు పూర్తిచేసి నేత్రోన్మీలనం చేసిన చిత్తరువువలె, సూర్యకిరణాలకు విచ్చిన తామరపూవువలె ఉంది ఉపమ.

> ఉన్మీలితం తూలికయేవ చిత్రం సూర్యాంశుభిః భిన్నమివారవిందం
> బభూవ తస్యాః చతురస్రశోభి వపుర్విభక్తం నవయౌవనేన.

ఈ ఉపమల సౌందర్యాన్ని సహృదయులే ఆస్వాదించగలరు.

ప్రకృతార్థ వివరణ ప్రాణమైన ఉపమానాంలో కవి అనుభవ పరిణతి స్పష్టమౌతుంది: రాజ్యం చేతితో పట్టుకున్న గొడుగువంటిదంటాడు దుష్యంతుడు. అధికారంవల్ల ఔత్సుక్యం తీరుతుంది. కాని, పరిపాలన భారం కష్టపెడుతుంది. అందువల్ల శ్రమలేదు. శ్రమలేకపోలేదు. చేతితో పట్టుకున్న గొడుగులాగ. ఎండ తగులక హాయిగనే వున్నా పట్టుకోవడమనే భారం తప్పదు. ఇప్పటి గొడుగులు కావేమోలెండి?

> ఔత్సుక్యమాత్రమవసాదయతి ప్రతిష్ఠా
> క్లిశ్నాతి లబ్ధపరిపాలన వృత్తిరేవం
> నాతి శ్రమాపనయనాయ నచ శ్రమాయ
> రాజ్యం స్వహస్తధృతదండమివాతపత్రం.

ఇలాటి మరొక మనస్తత్వ వివరణే దుష్యంతుని మరొకమాట.— దేహం ముందుకు వెళ్ళుతున్నది. మనస్సు వెనక్కలాగుతున్నది. ఎదురుగాలికి తీసుకొని వెళ్ళుతున్న ధ్వజపటంవలె రెపరెపలాడుతూ వెనక్కి వెళ్ళమన్నట్టు

> గచ్ఛతి పురః శరీరం ధావతి పశ్చాదసంస్తుతం చేతః
> చీనాంశుకమివ కేతోః ప్రతివాతం నీయమానస్య.

వేగానికి ధ్వజపటం వెనక్కు వెళ్ళదు కొట్టుకోడమే తప్ప. కేతనం తోపాటు వుండవలసిందే. అలాగే శరీరాన్ని అంటిపెట్టుకున్న మనస్సు శరీరం వినా చేసేదేమీ లేదు.

కాళిదాసుకు అప్పటి ఎన్నో శాస్త్రాలు కరతలామలకాలు. కాని అతడు తన పాండితీ ప్రకర్ష చూపడానికి ప్రయత్నించలేదు. అవసరమయిన చోట్ల శాస్త్ర పరిభాషను పోల్చడం వినా?

రామచంద్రుల లవణాసుర విజయానికి శత్రుఘ్నుని పంపుతాడు. రఘువంశం వారిలో ఏ ఒక్కరైనా. సామాన్యులను పరాస్తం చేయగలరు. సామాన్య శాస్త్రాలను అపవాదశాస్త్రం నిరాకరించినట్టు—అని.

> యః కశ్చన రఘూణాం హి పరమేకః పరంతపః
> అపవాద ఇవోత్సర్గః వ్యావర్తయితుమీశ్వరః.

ఇది వ్యాకరణ పరిభాష.

శత్రుఘ్నుని వెంట రాముని ఆజ్ఞతో సైన్యమూ వెళ్ళింది కాని అది ఊరికే అలంకారప్రాయం.

> రామాదేశాదనుగతా సేనాతస్యార్థసిద్ధయే
> పశ్చాదధ్యయనార్థస్య ధాతోరధిరివాభవత్.

ఇఙ్, ఇక్ అనే ధాతువులకు అధి అనే ఉపసర్గం తప్పక ఉంటుంది. ఉపసర్గం లేకపోయినా అర్థం అవుతుంది. ఇతే అంటే అధ్యయనం చేస్తున్నాడు అని అర్థం. కాని, దీనికి విడిగా ప్రయోగం లేదు. అధి అనే ఉపసర్గ చేర్చి అధీతే, అధ్యయనం అని ప్రయోగించాలి. ఉపసర్గ చేరిన అర్థం మారదు. ఉపసర్గ నిరర్థకం అట్లే శత్రుఘ్నునికి సైన్యం నిరర్థకం.

రాముడు సుగ్రీవుణ్ని ధాతుస్థానంలో ఆదేశంలాగా వాలిస్థానంలో నియమించారట. సీతారామ ఊర్మిళా లక్ష్మణ మాండవీ భరత శ్రుతకీర్తి శత్రుఘ్నులు ప్రకృతి ప్రత్యయయోగం వలె ఉన్నారట.

స్మృతి శ్రుతిని అనుసరిస్తుందని మీమాంసకుల మతం. దిలీప మహారాజు పుత్రార్థం నందిని ధేనువు సేవచేస్తాడు. నందిని ముందు వెళ్ళగా దానివెంట దిలీపుడు. అతనివెంట సుదక్షిణ శ్రుతిని స్మృతిలాగ అనుసరించిందట

> తస్యాః ఖురన్యాసపవిత్రపాంసుం
> అపాంసులానాం ధురికీర్తనీయా
> మార్గం మనుష్యేశ్వర ధర్మపత్నీ
> శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్.

అవ్యక్తంనుండి వ్యక్తమైన బుద్ధి పుడుతుందని సాంఖ్యమతం. రాముడు లంకనుండి విమానంలో అయోధ్యకు తిరిగివెళ్ళుతూ సీతాదేవికి తాము 13 సంవత్సరాలూ గడిపిన అరణ్య ప్రాంతాలూ చూపిస్తూ పోతూ సందర్భంలో సరయూనది పుట్టినస్థానమయిన బ్రహ్మసరస్సు చూపుతాడు. అది బుద్ధికి మూలమైన అవ్యక్తంలాగ వుందట. [illegible] ఎప్పుడూ అవ్యక్తమే.

(ప్రక్కపుట తరువాయి)

సాగాలి సాహిత్య విమర్శనపండితులకి మాత్రమే అందుబాటులోవుంటుందనీ, అదొక నీరసప్రక్రియ అనీ సామాన్యపాఠకుల్లో వున్న అపోహలు తొలగించాలి. భావనాబలమూ, రంజకత్వమూ, సంతరించుకున్నప్పుడు సాహిత్య విమర్శనకు పరమార్థమైన సత్యం సౌందర్యపు మేలిముసుగు వేసుకుని మనోహరంగా రూపొందుతుంది. ఒక ఫ్రెంచ్ విమర్శకుడు షెల్లీ కవిని గురించి రాసిన ఏరియల్ అనే పుస్తకం చదువుతుంటే సాహిత్య విమర్శనా గ్రంథంలాగా భారం అనిపించదు. నవల చదువుతున్నంత ఆసక్తి ఆనందమూ కలుగుతాయి. అల్లాగే, షేక్స్పియర్ నాటకాలను గురించి రాసిన Starlit Dome కోలరిజ్ కవితలోని కల్పనా వైభవాన్ని చిత్రించే Road to Xanadu సింబలిస్టు ఉద్యమాన్ని గురించి రాసిన Axel's castel అనే విమర్శనా గ్రంథాలు సాధారణ పాఠకులను కూడా ఆకర్షించే రచనా కౌశలాన్ని ప్రదర్శిస్తాయి. ఇటువంటి రచనా విన్యాసం విమర్శకుడు అలవరచుకొనగలిగితే సాహిత్య విమర్శన కూడా ఒక కళా స్వరూపంగా రూపొంది అందమూ ఆనందమూ సమాప్రదించగలుగుతుంది.

ఆశ్రమాలలో అడుగులు తీర్చిన చెట్లు కదలక మెదలక వుండడం చూస్తే వరసవలలా ధ్యానవిమగ్నులై యోగారూఢులైన ఋషులలాగ వున్నాయన్నాడు.

సామాన్యంగా రోగులకు ఔషధం రుచింపదు కావి. రుచింపక పోయినా అవసరం. శిష్యుడు మందులాంటివాడు అవసరం. దుష్టుడు ప్రీతిపాత్రుడైనా పాము కాటువేసిన వ్రేలిలాగ తెగగొట్టవలసిందే.

ద్వేష్యోపి సమ్మతః శిష్టః తస్యార్తస్య యథౌషధం
త్యాజ్యోదుష్టః ప్రియోప్యాసీక అంగులీవోరగక్షతన్.

దీనిలో రాజనీతి, వైద్యం రెండూ మిళితం చేశాడు కవి.

జ్యోతిర్వేదజ్ఞానానికి రెండు ఉపమలు ఉదాహరిస్తాను. సుదక్షిణా దిలీపులు వ్రతం ముగించి వసిష్ఠాశ్రమంనుంచి స్వరాజధానికి మళ్ళి వెళ్ళు తున్నప్పుడు, వారిద్దరూ శిశిర ఋతువు తర్వాత చైత్రమాసంలో చిత్తా నక్షత్రం చంద్రుడు కలిసి వెళ్ళుతున్నట్టు వుందట.

కాప్యభిఖ్యతయోరాసీత్ వ్రజతోశ్శుద్ధ వేషయోః
హిమనిర్ముక్తయోః యోగే చిత్రాచంద్రమసోరివ.

శాపమనే మంచుతెర తొలగి చైత్రచంద్రుడు స్వచ్ఛంగా ప్రకాశించి నట్టు దిలీపుడు తిరిగి వెళ్ళాడు. ఆయా నక్షత్రాలను చంద్రుడు సమీపించి నప్పుడు ఏర్పడిన పూర్ణిమలనుబట్టి మాస నామధేయాలు ఏర్పడ్డాయి. చిత్ర ముత్యంలాగ మెరిసే ఒంటి నక్షత్రం.

భారతీయ భగోళశాస్త్రంలో రోహిణితో రాశి విభజన. వసంత ఋతు ఆరంభం పెద్దపట్టం. బ్రాహ్మణాలలో దీనికి ఎన్నో కథలున్నాయి. రోహిణి శకటాలపు బండి ముందుభాగంలాగ గోపురంలాగ వుండే నక్షత్రాల వరుస. దీనిమధ్యన చంద్రుడు వున్నప్పుడు ఎంతో రమణీయంగా వుంటుంది. హారంలో పతకంలాగ.

దుష్యంతుడు శాపవిమోచనానంతరం శకుంతలను మారీచాశ్రమంలో కలుసుకుంటాడు గ్రహణానంతరం చంద్రుడు రోహిణిని కలుసుకున్నట్టు. రోహిణీ నక్షత్ర ప్రాధాన్యం సులభంగా తెలిపాడు కవి.

స్మృతిభిన్నమోహతమసో దిష్ట్యాప్రముఖేస్థితాసిసుముఖి
ఉపరాగాంతే శశినః సముపగతేవాను రోహిణీ యోగం

మరొక గొప్ప ఉపమ భావుకతకు పరమసీమవంటిది ఇది. దుష్యంతుని స్థానానికి శకుంతల వస్తుంది. నీవు ఎవరోనంటాడు. తర్వాత ఉంగరం చూచి అయ్యో నా ధర్మపత్నే అనుకుంటాడు. ఇది ఎట్లావుంది? ఏనుగు ఎదుటబడితే ఏనుగనుకోలేదు. వెళ్ళిపోయిన తర్వాత సంశయం కలిగింది. తర్వాత అడుగులజాడ చూచి ఏనుగేనని జ్ఞానం కలిగినట్టు.

యథాగజో నేతిసమక్షరూపే తస్మిన్నతిక్రామతి సంశయస్స్యాత్
పదానిదృష్ట్వాతుభవేత్ప్రతీతిః తథావిధోమేమనసోవికారః.

దీనిలో ప్రతీతి జ్ఞానానికి సంబంధించిన గొప్ప న్యాయశాస్త్ర రహస్యం చెప్పాడు కవి. వరిని నారుమళ్ళనుంచి మరొకచోట నాటితే పెరిగి పండి వంగినట్టు రఘువు వంగదేశ రాజులను పదపీడ్యులనుచేసి మళ్ళీ ప్రార్థింపగా వినయంతో ఐశ్వర్యవంతులను చేసి వృద్ధికి వచ్చారట.

ప్రకృతి సౌందర్యం చిప్పిలే ఉపమలు కోకొల్లలు

శకుంతల సహజసుందరి. అనాఘ్రాతం పుష్పం కిసలయమలూనం కరరుహైః—అనావిద్ధం రత్నం మధునవమనాస్వాదితరసం. అఖండ పుణ్యానాం ఫలం వంటిది ఆమె రూపం. అలాంటివారికి ఏ వేషమయినా బాగుంటుంది. కమలం నాచులో వున్నా సొగసే. చంద్రునిలో కళంకం లేదా? శకుంతల నారచీరలతోనూ అందాల రాశిగానే ఉంది

సరసిజమనువిద్ధం శైవలేనాపి రమ్యం
మలినమపి హిమాంశోర్లక్ష్మలక్ష్మీం తనోతి
ఇయమధికమనోజ్ఞా వల్కలేనాపి తన్వీ
కిమివహి మధురాణాం మండనం నాకృతీనాం?

శకుంతల ఎదుట ఉన్నది. నీ భార్యను, ఏలుకోమంటున్నది. కాని, దుష్యంతుడు శాపవిమోహితుడై అవునో కాదో అని సంశయిస్తున్నాడు. తన స్థితి ఎలా ఉంది? తెలతెలవారుజామున మంచుపట్టిన మల్లెపూవును ఆస్వాదిద్దామా వద్దా అని కొట్టుమిట్టాడుతున్న తుమ్మెదలాగ ఉంది.

ఇదముపనత మేవం రూపమక్లిష్టకాంతి
ప్రథమ పరిగృహీతం స్యాన్న వేత్యవ్యవస్యన్
భ్రమర ఇవ విభాతే కుందమంతస్తుషారం
నాచ ఖలు పరిభోక్తుం నైవ శక్నోమి హాతుం.

కాళిదాసు ఉపమలవలెనే అతని మనస్సు ఉదాత్తమైంది. దొడ్డది. ఎన్నో గుణాలున్నప్పుడు, ఒక్క దోషం అది ఎంత పెద్దదైనా చంద్రుని లోని కళంకంలాగా మునుకుపోతుందంటాడు. ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః.

ఈ ఉదాహరణలవల్ల దిఙ్మాత్రంగానైనా కాళిదాసు ఉపమలు ఎంత సహజస్వాదువులో, ప్రకృతి సుభగంలో ఉపమా కాళిదాసస్య అన్న ప్రవచనం ఎంత చరితార్థాలో చూపాను. మహాకవుల రచనలు సహస్రాబ్దాలు గడచినా కాళిదాసు ప్రస్తావంతంలో చెప్పినట్టు అభివృద్ధపుణ్యఫలం. దానిని మూలంలోనే ఆస్వాదిస్తే కలిగే ఆనందం అపూర్వం.

తెలుగు గీతాంజలి

(2-వ పేజీ తరువాయి)

చైతన్యవంతమైన సర్వ చరాచరవస్తుచయమూ ముందుకు సాగిపోతోంది అతివేగముగా: త్రుటి కాలము విరామము లేదు వెనుదిరిగి చూచుటకు వ్యవధిలేదు. ఈ ముందు త్రోసుకు వెళ్ళడాన్ని ఏ శక్తీ ఆపలేదు-వెళ్లాలి ముందుకు: ముందుకే వెళ్ళాలి: అది తప్పదు. ఈ త్వరితగతికి లయపాడిస్తూ దినములు అతి వేగంగా నెలలవుతాయి. ఋతువులు నాట్యమాడుతూ ముందుకు సాగిపోతాయి. చిత్రవిచిత్ర వర్ణములు, క్రొత్త క్రొత్త రాగములు, మత్తుగొలిపే వివిధ సువాసనలు త్రుళ్ళింతలాడుతూ పరంపరలుగా అవతరించి క్షణకాలము విశ్వమంతా విస్తరిల్లి పరమానందాన్ని నలుదెసల పంచిపెట్టి నిమిష నిమిషమూ అంతరిస్తూ ఉంటాయి. ఇదేనా అతని మహిమ?

71

నన్ను నేను పోత్కర్షతో ప్రకటించుకుంటూ విశ్వమంతా వ్యాపించిన నీ తెల్లని తెరపైన పలుదిక్కులా వివిధ వర్ణముల నీడలను నింపివేయడము-ఇదేనా నీ మాయ?

నీనుండి కొంత భాగాన్ని విడదీసి ఆ భాగాన్ని ఎన్నో ఎన్నో సుస్వరములతో నింపివేస్తావు నీనుండి విడిపోయిన ఆ భాగమే నాలో మూర్తీభవించినది. నా హృదయమును చీల్చుకొనివచ్చే ఈ విశ్వగానము ఆకాశమంతా వ్యాపించి ముల్లోకాలను రసధ్వనితో ముంచివేస్తూ బహురూపమైన బాధలనూ చిరునవ్వులనూ ఆశలనూ నిరాశలనూ కల్పిస్తూ ఉంటుంది కెరటాలు ఉవ్వెత్తుగా ఎగసి మళ్ళా సర్దుకుంటాయి. కలలు కరగికరగి మళ్ళా మళ్ళా తలలెత్తుతూ ఉంటాయి అహమనే అజ్ఞానము నలో నశిస్తుంది నీ ఆజ్ఞవల్ల.

నీవు విర్చిన ఈ తెరపైన పగలు రాత్రులనే కుంచెలతో ఏవో ఏవో వింత వింత బొమ్మలను అంగుళము అంగుళమూ చిత్రించి వున్నవి. ఆ తెర వెనుకనే నీ దివ్యాసనము. ఎంత చక్కగా అమరినది. ఎన్ని అందమైన వంపులతో తీర్చిదిద్దివున్నది పేలవమైన ఒక్కరేకైనాలేదు నీ మణిమయ మహాపీఠమున.

నీవూ నేనూ అనే విశ్వనాటకము ఆకాశమంతా ఆవరించినది. నీవూ నేనూ అనే దివ్యసంగీతము దిశదిశలా ప్రతిధ్వనిస్తుంది. ఇలా ఎన్ని యుగాలు గడుస్తాయో, ఇలా నీవు నాకు కనుపించకుండా మాయమవుతూ నేను వేయికళ్ళతో నిన్ను వెతుక్కుంటూ ఎన్ని యుగాలు గడుస్తాయో కదా.

72

తన మృదు హస్తముతో తాకీతాకనట్లు తాకి, నాలో నవ చైతన్యాన్ని కలిగించి నన్ను మేలుకొలిపేది అతనే. నా అంతరంగమును పావనమొనర్చినది అతనే. నా కన్నులతో విశ్వమందలి మహామహిమను వీక్షింపజేస్తూ పరవశింపజేసేది. నా హృదయ తంత్రులను ఒకొప్పుడు వెల్లువలో సంతోషముతో ఒకొప్పుడు పాతాళమునకు క్రుంగదీసే విషణ్ణహేతోనూ అమృతంగా త్రుళ్లిపడేసే అతని అంగుళకే.

నిమిష నిమిషమూ మారిపోయే మాయ అనే వెండి బంగరు జలతారు తెరను పడుగూ పేకగా నేయునది నేర్పరితనము గల అతని వ్రేళ్ళే అప్పుడప్పుడు మాయా కల్పితమైన మంచు తెరను విదలించుకొని అతని దివ్యపద పద్మములను కన్నులార చూస్తూ నన్ను నేనే మరచిపోతూవుంటాను. రోజులు గడచిపోతున్నవి. యుగములు జరిగిపోతున్నవి. కాని, భిన్నభిన్న స్వరూపముతో ఈ క్షణము సంతోషపరవశత్వముతోనూ, ఈ నిమిషము మహానిస్పృహతోనూ ఏవో-ఏవో ఆకారములతో అతనే నా హృదయాన్ని కదలిస్తున్నాడు.

73

మోక్షమూ సర్వసంగ పరిత్యాగము ద్వారా కలిగే మోక్షమెందుకూ నాకు. లక్షవిధాలైన ఆనందముతో నన్ను గట్టివేసే బంగరు తంత్రుల ఆలింగనమే నాకు స్వేచ్ఛనిస్తుంది.


ఈ మృణ్మయ పాత్రను ఎన్నెన్ని రంగుల ఎన్నెన్ని సువాసనల అమృతముతో నిమిషనిమిషమూ నింపివేస్తావు నీవు.

నీవందిచ్చిన కరదీపముతోనే వేరువేరు రంగుల వేయి దీపాలను వెలిగిస్తాను నేను నీ ఆలయమంతటా.

శబ్ద, స్పర్శ రూప రసగంధములనే ప్రపంచ సంబంధమైన ఆనందానికి ఎన్నడూ విముఖుడనుకాను, నేను అవి నీ ఆనందాన్ని నాకందిస్తున్నాయి అనే తెలివిడల్ల, అవును నా భ్రమలన్నీ పరమానందముగా పరిణమిస్తాయి. నా కోరికలన్నీ నీ యందలి భక్తిగా ఫలిస్తాయి. ఈ నిజము నాకు తెలుసు.



సర్కా వెంకటేశ్వరరావు: రచన-కూడబెట్టు మేడ కట్టు.(విజయవాడ, ఆగస్ట్ 9)



అగస్టు 1-వ తేదీ మంగళవారం నుండి అగస్టు 15-వ తేదీ మంగళవారం వరకు

I వ ప్రసారము
ఉ॥ 7.00 నుండి 9.30

II వ ప్రసారము
10.15 నుండి 12.30 వరకు

III వ ప్రసారము
మ॥ 2.00 నుండి 5.30

IV వ ప్రసారము
సా॥ 6.30 నుండి 10.40

శనివారములలో IV వ ప్రసారము
6.30 నుండి రా॥ 11.10 వరకు

ప్రసారము I
7.00—8.30
49.71 మీ (6035 కిలోసైకిల్స్)
7.00—9.30
41.32 మీ (7260 కిలోసైకిల్స్)

7.00 వందన్వార్ భక్తిగీతావళి
7.30 అర్చన
7.40 [illegible] కార్యక్రమ విశేషాలు
కావ్యమాధురి [ఆదివారములలో]
జీవన్ జ్యోతి [మిగతా రోజులలో]
7.45 [illegible]
8.00 మంజూషా
జానపద ప్రాంతీయ సంగీతం
8.15 హిందీలో వార్తలు
8.30 జయమాల
9.30 ప్రసార సమాప్తి

ప్రసారము II
10.15—12.30
31.55 మీ (9510 కిలోసైకిల్స్)

10.15 [illegible]
10.30 రంగ్ తరంగ్
10.50 హిందీలో వార్తలు
10.55 సంగీత సేతు
11.00 జయమాల

ఆదివారాలు ముఖ్యమైన పండుగ దినాలు

11.00 చిత్రధ్వని
సంక్షిప్త శబ్దచిత్రం (హిందీ, ప్రతి నెలా 1, 3, 5 ఆదివారములలో పండుగ రోజులలో)

రత్నాకర్
సంగీతం, హాస్య రచనలు, నాటికలు
(ప్రతి నెలా 2, 4 ఆదివారాలు పండుగ దినాలు)

12.00 జయమాల

12.30 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము III
31.25 మీ (9600 కిలోసైకిల్స్)
31.33 మీ (9575 కిలోసైకిల్స్)

(ఆదివారాలు పండుగ దినాలు)
2.00 అప్నాఘర్
మీ యింట్లో అందరికి
(వారములో ఇతర రోజులలో)
2.00 ఫుల్వారి సంగీత కదంబం
(వారములో అన్ని రోజులలో)
2.30 మనోరంజన్
3.30 చౌబారా పాటలు, పాటలు

కర్ణాటక సంగీత కార్యక్రమము

3.45 అంజలి-గీతావళి

4.10—5.10
31.20 మీ (9615 కిలోసైకిల్స్)
4.00—4.10
31.33 మీ (9,575 కిలోసైకిల్స్)
4.00 గీతమాలిక
4.30 [illegible]
[illegible] పాటలు
((ఆది, బుధ, శుక్రవారములు)
5.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV
6.30—9.30
31.33 మీ (9575 కిలోసైకిల్స్)
6.30—10.40—11.10
49.30 మీ (6085 కిలోసైకిల్స్)

6.30 జయ్ భారత్
జాతీయ సమైక్యతా గీతాలు
6.45 జయమాల
[illegible]
7.45 హాస్యమాధురి
హాస్య రచనలు
8.00 [illegible]
8.15 హిందీలో వార్తలు
8.30 [illegible] రచనం
8.55 [illegible]
[illegible] కార్యక్రమము
9.00 [illegible] పాటలు
9.15 హవామహల్
నాటికలు, రూపకములు
హాస్యరచనలు
9.30 [illegible]
[illegible] పాటలు
10.30 [illegible]
10.35 హిందీలో వార్తలు
10.40 ప్రసార సమాప్తి

శనివారములు

10.30 [illegible] సంగీతం
11.00 [illegible]
11.05 హిందీలో వార్తలు
11.10 ప్రసార సమాప్తి

బెంగుళూరు—బి
365.9 మీ (820 కిలోసైకిల్స్)
వివిధభారతి (రిలే)

ప్రసారము	I	ఉ॥	7.00 నుండి 9.30
,,	II	,,	10.15 నుండి 12.30
,,	III	మ॥	2.00 నుండి 5.30
,,	IV	సా॥	6.30 నుండి 10.40 వరకు

శనివారం మాత్రం IV ప్రసారం రా॥ 11.10 గంటల వరకు

ఇతర వివరములకు: ప్రొడ్యూసర్, 'వివిధభారతి' ఆకాశవాణి, పోస్ట్ బాక్స్ 4, బొంబాయి.

Printed at Arutperunjothi Press, Madras-1—Edited and Published by the Station Director All India Radio, Madras-4.



వి. దురైస్వామి అయ్యంగార్: వీణ (బెంగుళూర్, ఆగస్టు 15)



రాగం, తానం, పల్లవి: ఆర్. పిచ్చుమణి: వీణ (మద్రాస్, ఆగస్టు 3)









ఎ. సుబ్బారావు: గాత్రం
(బెంగుళూర్, ఆగస్టు 13)



ఎమ్. ఎస్. సెల్లప్పళ్లై అయ్యంగార్: గాత్రం
(బెంగుళూరు, ఆగస్టు 1)



గంగూబాయ్ హంగల్: హిందూస్తానీ
శాస్త్రీయ సంగీతం (బెంగుళూరు ఆగస్టు 8)

Regd. No. M. 5404

స్వాతంత్ర్య వీరుడు లోకమాన్య బాలగంగాధర తిలక్ వర్ధంతి



లోకమాన్య తిలక్‌పై ప్రసంగము, రూపకములను ఆకాశవాణి వివిధ కేంద్రాలనుండి ఆగస్టు 1 తేదీన వినవచ్చును.